
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం   సూర్యపేట   యాద్రాద్రి భువనగిరి
గురువారం
04 సెప్టెంబర్ 2025
పేజీలు : 8

## హనుమంతుని గుడి లేని గూడెం ఉండొచ్చు

# ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదు

## సీఎం రేవంత్ రెడ్డి..



- అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం
- పేదరికం నిర్మూలనకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- విద్య ద్వారానే పేదల జీవితాలు మారతాయి
- ఏటీసీ కేంద్రాలలో నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పన
- చుంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గోన్న సీఎం

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 03 జనంసాక్షి :** హనుమంతుని గుడి లేని గూడెం ఉండొచ్చు కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి,రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపిలు బలరాం నాయక్, రామ సహాయం రఘు రాం రెడ్డి లతో కలిసి బుధవారం ఆ పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎస్పి బి. రోహిత్ రాజు ఘన స్వాగతం పలికారు.

బెండలపాడు గ్రామంలోని పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ఇందిరమ్మ ఇండ్ల పైలాన్ ను ఆవిష్కరించి లబ్ధిదారులతో కాసేపు ముచ్చటించారు.

అనంతరం చంద్రుగొండ మండలం దామరచర్ల గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న లిసీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూలి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ బీజం ఖమ్మం జిల్లాలో ఏర్పడిందని, ఉద్యోగాలు, నిధులు, నీళ్ళు మాకు కావాలని ఖమ్మం ప్రజలు రాష్ట్రానికి ఒక దిక్సూచి చూపించారని సీఎం తెలిపారు. గూడెంలో పేద మహిళలు గత పది సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆశగా ఎదురు చూశారని, గత పాలకులు వారి ఆశలను వమ్ము చేశారని అన్నారు. పేదల ఆత్మగౌరవం నిలబెట్టాలని ఆనాడు డాక్టర్ వైయస్సార్ సుదీర్ఘ పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పథకం సాచురేషన్ పద్ధతిలో అమలు చేశారని, 10 సంవత్సరాల కాలంలో 25 లక్షల ఇండ్లు పూర్తి చేశారని అన్నారు. హనుమంతుని గుడి లేని గ్రామం, గూడెం ఉండొచ్చు గాని, ఇందిరమ్మ ఇండ్లు లేని తండా, గూడెం, గ్రామం ఉండదని అన్నారు. పట్టణ ప్రాంతాలలో రాజీవ్ స్వగృహ పేరుతో ఇండ్లు అందించడం జరిగిందని అన్నారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయాలని కష్టపడే తత్వం ఉన్న పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కు హౌసింగ్ శాఖ బాధ్యతలు అప్పగించానని అన్నారు.

రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ బాధ్యతలు కూడా వారికి అప్పగించామని అన్నారు. నేడు లక్షలాది రైతుల భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించడమే కాకుండా, 4.5 లక్షల మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంలో మంత్రి పొంగులేటి కీలక పాత్ర పోషించారని అన్నారు. నిరుపేదల కళ్ళలో ఆనందం మిగతా 9లో

## జర్నలిస్టుల సమస్యలపై సీఎం సభలో నిరసన

### ప్రకార్డులతో నిరసన తెలిపిన ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ బృందం

**చంద్రుగొండ /భద్రాద్రి కొత్తగూడెం (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై తక్షణమే స్పందించాలని చంద్రుగొండ మండలం దామరచర్ల సీఎం సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టి యు డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ ఫ్లకార్డు లతో నిరసన తెలిపారు. మిగతా 9లో







## వచ్చిన అర్జీలను వేగవంతంగా
# పరిష్కరించాలి

- రెవెన్యూ సేవలు ప్రజల చెంతకు వెళ్లేలా చూడాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహించిన రెవిన్యూ సదస్సు లో వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించడం ద్వారా రెవెన్యూ సేవలు ప్రజల చెంతకు వెళ్లేలా చూడాలని మిగతా9లో

# యూరియా కొరకు రైతులు ధర్నా

### ఆళ్లపెల్లి మండలాన్ని చిన్నచూపు చూస్తున్న అధికారులు కోపరేటివ్ సిబ్బంది

### మండలానికి 400 యూరియా బస్తాలు వస్తే అందులో 200 బస్తాలు గుండాలకు పంపించడం ఏంటని రైతుల ఆవేదన

### వారం రోజుల నుండి చెలగట్ట కోపరేటివ్ డిపో దగ్గర రైతులు పడిగాపులు



**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 3 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని చెలగట్ట గ్రామంలో కోపరేటివ్ డిపో దగ్గర యూరియా కట్టాల కొరకు వారం రోజుల నుండి వృద్ధులు, మహిళలు రైతులు పడిగాపులు. ఆయన కనుకరించని అధికారులు కోపరేటివ్ సిబ్బంది. ఈ సందర్భంగా రైతులు కొమరం సత్యనారాయణ,పాయం సత్యనారాయణ, పాయం నరసింహారావు, కొమరం వెంకన్న, గోగ్గల శ్రీను,గోగ్గల లక్ష్మయ్య,కొమరం ముతేష్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా గుండాల మండలానికి యూరియా బస్తాలు ఎక్కువగా పోతున్నాయి అని ఆళ్లపల్లి మండలానికి తక్కువ వస్తున్నాయని తెలిపారు రైతులకు ఇచ్చిన కూపన్లు నాలుగు రోజుల నుండి క్యూ లైన్ లో పెట్టి కూపన్ల దగ్గర పడిగాపులు ఉన్న యూరియా కట్టాలు మాత్రం ఇవ్వకుండా చిన్న చూపు చూస్తున్నారని తెలిపారు ఆళ్లపల్లి మండలంలో వ్యవసాయ సాగు ఎక్కువ ఉండటం వల్ల యూరియా కట్టాల కొరత ఇబ్బంది ఉన్నదని తెలిసిన మండలానికి చెందిన రైతులను పట్టించుకోవడం లేదని తెలిపారు ఆళ్లపల్లి మండల రైతుల మీద ఎందుకింత కక్ష మండలంలో రైతుల తరఫున అడిగే వారే లేరా అధికారుల కోపరేటివ్ సిబ్బంది నిర్లక్ష్యంతో మండలానికి రావాల్సిన యూరియా పక్కదోవ పట్టిస్తున్నారని తెలిపారు కోపరేటివ్ సిబ్బంది మండలంలో యూరియా కొరత ఉందని మిగతా 2లో



## అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న నున్నా నాగేశ్వరరావు, వై విక్రమ్

**ఖమ్మం, (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలోని స్థానిక సరితా క్లీనిక్ సెంటర్ లో గణేష్ ఉత్సవాలు సందర్భంగా బోయ్స్ యూత్ సంఘం ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని బుధవారం సీపీఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ వివిధ పండుగలు సందర్భంగా కులాలు, మతాలకు అతీతంగా ప్రజలకు అన్నదానం ఏర్పాటు చేయడం అభినందగ్గ విషయం అని తెలిపారు. భారతదేశం వైవిధ్యం అంటే వివిధ మతాల ఆచారాలు, సాంప్రదాయాలతో దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవనం గడపడమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు వి. సుభాష్, చిన్న హుస్సేన్, మల్లికార్జున్ రెడ్డి, షఫీ , రవి, సురేష్, నాగరాజు, నరేందర్, కె శివా తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించిన ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి



**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబర్ 03 (జనంసాక్షి):**
మండలంలోని గోడుమడక గ్రామానికి చెందిన బూడిద ధనమ్మ వ్యవసాయ పొలంలో పాము కాటుకు గురై మరణించడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి బుధవారం మృతురాలి నివాసానికి వెళ్లి ,ఆమె పార్థివ దేహానికి కులమాలవేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## భక్తిశ్రద్ధలతో మహాగణపతికి ప్రత్యేక పూజలు

కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) :
గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో అన్నదాన కార్యక్రమాలకు ప్రత్యేక స్థానం ఏర్పడింది. దాదాపు వినాయక ప్రతిమ ప్రతిష్ఠించిన ప్రతిచోటా అన్నదానం తప్పనిసరి అయింది. కాలనీ, గేటెడ్ కమ్యూనిటీ, గల్లీ, ఊరు, వాడా అని తేడా లేకుండా జనాభా సంఖ్యకు అనుగుణంగా భారీగానే మహా అన్నదానం కోసం ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేశారు. వినాయక చవితి నవరాత్రులలో భాగంగా మహాగణపతికి దొడ్డి కృష్ణయ్య విద్యావతి, దొడ్డి విద్యాసాగర్ సరిత, నామిని దేవేంద్ర స్వామి సరోజిని, యామగాని సైదులు రజిని, వీరమల్ల శేఖర్ ధనలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ నవరాత్రుల్లో భాగంగా విశేష పూజలు, కుంకుమార్చన, వేద పండితుల మంత్రోచ్ఛరణాల నడుమ నవరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. అనంతరం జేబి విల్లాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో భక్తులకు మహన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చెట్లపల్లి శ్రీనివాస్, బూరుగు హరి ప్రసాద్, దేవేంద్ర స్వామి, ఊరె నరేష్, కర్నాటి రవి, నాళ్ళ వెంకన్న, రాజేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బూరుగు అరుణ్, సముద్రాల శ్రీనివాస్, సోమా జగన్, తొణుకూరి సంతోష్, చాట్ల వెంకటయ్య, లక్కు నాయక్, భక్తులు,కమిటీ సభ్యులు,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## యూరియా కోసం తిప్పలు బారులు తీరిన రైతులు

**పాలేరు సెప్టెంబరు (3) జనం సాక్షి**
యూరియా కోసం తిప్పలు బారులు తీరిన రైతులు వ్యవసాయ పనులు వదులుకొని యూరియా కోసం రైతులు తెల్లవారు జామున 3గంటల నుండి క్యూలైన్లలో నిలబడ వలసిన. పరిస్థితి 2500ఎకరాలకు ఒక సెంటర్ లో క్లస్టర్ విలేజ్ పరిధిలో సరఫరా చేస్తున్నారు.వచ్చేది. 110బస్తాలు రైతులు మూడు నుండి నాలుగు వందల. మంది ఎన్ని ఎకరాలు ఉన్నా ఒక్క. బస్తా నే ఒక్కో.క్లస్టర్.కు.మూడు. నుండి నాలుగు గ్రామాలు దానికి ఒకరోజంత. పడిగాపులు ఒకరోజంత.కష్టపడ్డ.దొరికేది.ఒక్కబస్త పంటలు ఎదిగే సమయంలో సరైన సమయంలో సరైన పెట్టుబడి లేకుండా చెస్తే పైర్లు ఎదిగేది ఎట్లా పంటలుపండేది. ఎట్లా అని రైతులు గొల్లుమంటున్నారు మేము.ఎంత కష్టపడితే ఏమిలాభం. సరైన సమయంలో యూరియా కష్టాలు వెంటాడుతున్నాయి. అధిక వర్షాల వల్ల పత్తి లాంటి పంటలు ఎర్రబార్జుతున్నాయి.కనీసం. యూరియా వేస్తే వర్షాలు పోయేవరకు బ్రతికన్న ఉంటాయని రైతుల. ఆశ ఆ ఆశా కూడా లేకుండా పోతుంది.అని ప్రభుత్వం ఏదో. విధంగా రైతులకు సరిపడా యూరియా.ఇప్పించగలరని. రైతులు కోరుకుంటున్నారు.



## యూరియా కొరకు రైతులు ధర్నా

తెలిసినా పట్టించుకోవడం లేదని అన్నారు ఇప్పుడైనా ఉన్నతాధికారులు కండ్లు తెరిచి రైతులకు సకాలంలో యూరియా కట్టాలు రైతుకు అందేవిధంగా న్యాయం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ రైతులకు మద్దతుగా అన్ని పార్టీల రాజకీయ నాయకులుపాల్గొనున్నారు.



## అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న

**శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ జూబ్లిపుర 40 వార్షికోత్సవ మహా అన్నదాన కార్యక్రమాన్నిప్రారంభించిన ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ**



**ఖమ్మం, సెప్టెంబర్ 03 (జనంసాక్షి)**
ఖమ్మం నగరం జూబ్లీ క్లబ్ వెనుక ఉన్న శ్రీ గణేష్ పూజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని తాసిల్దార్ సైదులు తో కలిసి కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రారంభించారు. ఈ సందర్భం గా తాసిల్దార్ సైదులు మాట్లాడుతూ అన్ని  అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న" అంటే అన్ని దానాల కంటే అన్నదానం గొప్పదని అర్థం. ఒక వ్యక్తి ఆకలిని తీర్చడం, ఆశీర్వాదం పొందడం ద్వారా పుణ్యం లభిస్తుందని, తద్వారా సకల శుభాలు కలుగుతాయని  అన్నదానం చేయడం వల్ల ఎంతో పుణ్యం వస్తుందని, అందుకే ఆలయాల్లో, ఉత్సవాల్లో దీనిని ఎక్కువగా నిర్వహిస్తుంటారు అని అయన అన్నారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలు అత్యంత భక్తితో జరుపుకుంటున్నారని భగవంతుడు అందరినీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కన్నం రమేష్ ,అంబటి రఘుబాబు, నరుగుల ఆనంద్ నరుగుల రవికుమార్, కన్నం నరేందర్, సందీప్, చందు, విభూది శివ పానుగంటి వెంకన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## సింగరేణి వార్షిక రక్షణ వారోత్సవాల్లో కేఓసికి ప్రథమ బహుమతి

### కోయగూడెం ఉపరితల గని రక్షణ వార్షికోత్సవాల బహుమతులు ప్రధానం

**టేకులపల్లి, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
సింగరేణి స్థాయి 55వ వార్షిక రక్షణ వారోత్సవాల్లో కోయగూడెం ఓసి కి ప్రథమ బహుమతి దక్కింది. ఈ సందర్భంగా బుధవారం కోయగూడెం ఓపెన్ కాస్ట్ గని నందు అభి నందన సభ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమన్నికి కే.ఓ.సి. గని మేనేజర్ పి.శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా  హాజరైనారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సింగరేణి స్థాయి 55వ వార్షిక రక్షణ వార్షికోత్సవాల బహు మతుల ప్రధానం కార్యక్రమం శ్రీరాంపూర్ లో నిర్వహించారు. దానిలో బాగంగా ఓ.సి మైన్స్ గ్రూప్-1 లో ట్రస్ట్ ఏరియా ఓ.సి గా మొదటి బహుమతి కోయగూడెం ఓ.సీ కి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు. అలాగే ఒక సందర్భంలో ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య మాట్లాడుతూ కోయగూడెం ఓపెన్ కాస్ట్ గని ఈ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని, కే.ఓ.సి గని ఇదే ఒరవడిని కొనసాగిస్తూ భవిష్యత్తులో కూడా గనికి కేటాయించిన ఉత్పత్తితో పాటు రక్షణ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఇతర గనులకు ఆదర్శంగా నిలుస్తు ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సింగరేణికి మరింత మంచి పేరు తీసుకురావాలని గని అధికారులను, ఉద్యోగులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ యు.బ్రహ్మం, అడిషనల్ మేనేజర్ రవి కుమార్, సీనియర్ అండర్ మేనేజర్ కె.నరసింహ రావు, వెల్ఫేర్ ఆఫీసర్ అశోక్, గుర్తింపు సంఘం నుంచి కె. వెంకటేశ్వర్లు, ప్రాతినిధ్య సంఘం నుంచి బి.నాగేశ్వరరావు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### తుంగతుర్తిలో యూరియా కోసం

# రోడ్డుపై బైఠాయించిన రైతన్నలు

### ఏడిఏ వివరణతో ధర్నా విరమించిన రైతులు



**తుంగతుర్తి, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** అదను దాటి పోతుందని తాము వేసిన వరి పంటకు సకాలంలో యూరియా వెయ్యకపోతే పంట దిగుబడి తగ్గిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు ఈ మేరకు బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలో యూరియా సకాలంలో రైతులకు అందించాలని కోరుతూ మెయిన్ రోడ్ పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. తెల్లారి లేచింది మొదలు తిండి తిప్పలు మాని ఎరువుల దుకాణాల ముందు బారులు తీరినా బస్తా యూరియా దొరకట్లేదు అని వాపోతున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళా రైతులు మాట్లాడుతూ... ప్రతిరోజు యూరియా కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు వేసిన 20 రోజుల్లోపే ఎరువులు చల్లాలని ఆ తర్వాత వేసినప్పటికీ దిగుబడి తగ్గుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలు ప్రైవేట్ ఎరువుల షాప్ లో యజమానులు ఇతర పురుగుల మందులకు యూరియా బస్తాలకు లంక పెడుతున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా కొరతను ఆసరాగా చేసుకుని ఇతర మందులు అంటగడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి హామీ ఇవ్వాలని కూర్చోగా ఏడిఏ రమేష్ బాబు వచ్చి రైతులకు నచ్చజెప్పడంతో నిరసన విరమించు కున్నారు. దీంతో దాదాపు గంటపాటు రాకపోకలు కు ఇబ్బందులు కలగడంతో వాహన చోదకులు ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు.

# గణేష్ శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలి

### సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** గణేష్ శోభాయాత్రను ప్రజలందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవ కమిటీలు పోలీసులకు సహకరించాలని గణేష్ నిమజ్జన సమయంలో యువత అప్రమత్తంగా ఉండాలని సిఐ నవీన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని జెబి విల్లాస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని బుధవారం సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ తో కలిసి సందర్శించి మహా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు సిఐ, ఎస్ఐలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ గణేష్ శోభాయాత్రలో డీజేలకు అనుమతి లేదని, గణేష్ శోభాయాత్రలో చిన్నారులను తీసుకువెళ్లొద్దని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గణేష్ మండప నిర్వాహకులు, ప్రజలు పోలీసుల సూచనలు పాటించి గణేష్ శోభాయాత్రలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. వారివెంట చెట్లపల్లి శ్రీనివాస్, బూరుగు హరి ప్రసాద్, ఊరె నరేష్, నామిని దేవేందర్ స్వామి, కల్లు రాజేందర్ రెడ్డి, గౌరు వెంకటేశ్వర్లు, దొడ్డి కృష్ణయ్య, దాచేపల్లి దామోదర్, దొడ్డి విద్యాసాగర్, రాఘవులు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### బీసీ బిల్లు ఆమోదం చరిత్రాత్మకం



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్, టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి.అజీజ్ పాషా లు అన్నారు. బుధవారం స్థానిక పట్టణ కాంగ్రెస్ పార్టీ ఇందిరా భవన్ లో వారు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నర్, రాష్ట్రపతి లు ఆర్డినెన్స్ బిల్లును వెంటనే ఆమోదించాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చి, కులగణన చేసి దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన పంచాయతీరాజ్, మున్సిపల్?చట్టాల్లో 50 శాతం పరిమితి ఇప్పుడు బీసీలకు మరణ శాసనంగా మారిన వైనాన్ని గుర్తించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కమిటీ చైర్ పర్సన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 285%ూ% ని సవరించి, అసెంబ్లీ, మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ బిల్లు చేశామన్నారు. గతంలో అసెంబ్లీ, మండలిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం బిల్లులను, ఆమోదించి గవర్నర్ కు పంపించామని, హైకోర్టు ఆదేశాల మేరకు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ కోసం ఆర్డినెన్స్ తెచ్చామని, అది కూడా గవర్నర్ ఆమోదించకపోవడంతో ఆదివారం నాడు శాసనసభలో రిజర్వేషన్ల పరిమితి ఎత్తేస్తూ 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో పాస్ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలపై ఉన్న చిత్తశుద్ధిని చాటుకుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, జక్కుల మల్లయ్య, సమ్మెట సుబ్బరాజు, గల్లా వెంకటేశ్వర్లు, పాశం రామరాజు, మన్సూర్ అలీ, ముషం సత్యనారాయణ, బొడ్డు గోవిందరావు, బెల్లంకొండ వెంకట్ నారాయణ గౌడ్, కోడి ఉపేందర్, పి రామ్మూర్తి, మోదాల సైదులు, కంకణాల పుల్లయ్య, కస్తాల సైదులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ వాహనాల వేలం ద్వారా 1.04548 రూపాయల ఆదాయం



**తుంగతుర్తి సెప్టెంబర్ 3 (జనంసాక్షి)** ఎక్సైజ్ క్రైములలో స్వాధీన పరుచుకున్న పలు వాహనాలకు బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో నిర్వహించిన వేలం పాటలో 1 0,4 548 రూపాయల ఆదాయం వచ్చిందని ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రజిత తెలిపారు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. జిల్లా ఎక్సైజ్ ఆదేశాల మేరకు వివిధ ఎక్సైజ్ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలకు వేలంపాట నిర్వహించినట్లు తెలిపారు ఇట్టి వేలంపాటలో ఏడు వాహనాలకు గాను ఆరు వాహనాలు వేలం వేసినట్లు తెలిపారు మొత్తం 60 వేల విలువ గల వాహనాలకు వేలంపాట ద్వారా 88,600 జీఎస్టీ తో కలిపి 1, 04 548 రూపాయలు వచ్చాయని వాటిని చాలా నా రూపంలో జమ చేయడం జరిగిందన్నారు.



### ఘనంగా రామాలయం వద్ద గణపతి అన్నప్రసాద వితరణ

**గుండాల, సెప్టెంబర్ 3(జనం సాక్షి)** గుండాల మండలం లో ని రామాలయం వద్దనున్న గణపతి విగ్రహం వద్ద రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. గణపతి విగ్రహ దాత మానాల వీరన్న దంపతులకు కమిటీ ధన్యవాదాలు తెలుపగా అన్న ప్రసాద వితరణకు సాయం చేసిన గ్రామస్తులును రామాలయ కమిటీ సన్మానించారు ఈ కార్యక్రమంలో రామాలయ కమిటీ అధ్యక్షులు తిరుక్కోల్లూరి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు,కార్యదర్శి యాసరపు సురేష్, కోశాధికారిశ్యామ్,జి లక్ష్మణ్, గడ్డం సాయి, బత్తిని సాయన్న,పిల్లి కృష్ణ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబరు 03 (జనంసాక్షి):** మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన రేషన్ షాపును బుధవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్క రేషన్ దారుడు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని పేదలకు సన్న బియ్యం పంపిణీతో కడుపు నింపే ప్రయత్నం చేసిందన్నారు.రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని ఆయన తెలిపారు.

**వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు**

అనంతరం తిరుమలగిరి సెంటర్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.మరమ్మత్తు పనుల పరిశీలన మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల శిథిలావస్థలో ఉండడంతో దాని మరమ్మతులకు ఇటీవల 12 లక్షల రూపా యల నిధులు కేటాయిం చారు. పాఠశాల మరమ్మతు పనులు పరిశీలించారు. ఆయన వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కాంగ్రెస్ జిల్లా నాయకులు శాగం పెద్దిరెడ్డి, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి,శాగం రాఘవరెడ్డి,మత్స్య సహకార సంఘం చైర్మన్ పిట్టల కృష్ణ, పగడాల సైదులు యాదవ్,ఆవుల నాసర్ రెడ్డి,నాగేండ్ల చిన్న భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నెమలి శ్రీధర్ రెడ్డి , కాశి మల్ల ప్రవీణ్ , కెలావత్ నగేష్ వల్లందాస్ వెంకటేశ్వర్లు మండల రేషన్ షాప్ డీలర్స్, చాంద్ భాషా శాగం గోపి తదితరులు ఉన్నారు.





# కార్పొరేటర్ అసమర్థత.. అధికారుల నిర్లక్ష్యం..

❑ వెరసి 7 వ డివిజన్ మురికి కూపం ❑ సిపిఐ(ఎం) సర్వేలో పలు సమస్యలు వెలుగులోకి

❑ వెంటనే పరిష్కరించాలని సిపిఐ(ఎం) డివిజన్ కార్యదర్శి వై విక్రం, హవేలి కార్యదర్శి దొంగల తిరుపతి డిమాండ్



**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం కార్పొరేషన్ ఏడో డివిజన్ కార్పొరేటర్ అసమర్ధత వల్ల, అధికారుల నిర్లక్ష్యంతో కానాపురం హవేలీ టేకులపల్లి, లక్ష్మీనగరం, శ్రీకృష్ణ నగర్ ప్రాంతాలు మురికివాడల్లా తయారై స్థానిక ప్రజలు అసౌకర్యంతో , అనారోగ్యాలతో సతమతమవుతున్నారని సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వైవిక్రం, హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ(ఎం) టేకులపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు అలాగే వర్షపు నీరు తోడై రోడ్లు మరియు ఖాళీ స్థలాలు చెరువులను తలపించే స్థితిలో ఉన్నాయని ఆరు నెలల క్రితం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 40 లక్షల రూపాయలు నిధులతోస్వయంగా శంకుస్థాపన చేసిన డ్రైనేజీకి ఇంతవరకు మోక్షం లేదని దీనివల్ల అక్కడ స్థానిక ప్రజలు దుర్వాసనల మధ్య మురికి కూపంలో జీవించాల్సి వస్తుందని అన్నారు. అదే విధంగా బండ పాలెం పవర్ గ్రిడ్ మోతబడినప్పటికీ దానికి సంబంధించిన కరెంటు స్తంభాలు కరెంటు వైర్లు తీసివేయక పోవడం వల్ల నడిరోడ్డు మీద కరెంటు స్తంభాలు ఉండటం వల్ల స్థానిక ప్రజలు రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆ కరెంటు స్తంభాలు వైర్లు తొలగించాలని నాయకులు డిమాండ్ చేశారు. అలాగే కేసీఆర్ డబల్ బెడ్రూమ్స్ నుంచి వచ్చే మురుగు నీరు అంతా శ్రీకృష్ణ నగర్, లక్ష్మీ నగర్ లలో ఆగిపోవడం వల్ల స్థానిక ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని, పశువుల ఆస్పత్రి ప్రారంభించినప్పటికీ అక్కడ డాక్టర్లు లేక సిబ్బంది లేక అది ప్రజలు ఉపయోగించుకునే స్థితిలో లేకపోవడం దురదృష్టం అని అన్నారు. డివిజన్లో ఇన్ని సమస్యలు ఉన్నప్పటికీ స్థానిక కార్పొరేటర్ ఏ మాత్రం పట్టించుకోకుండా తిరిగితే కుదరదని ప్రజలు తిరగబడే రోజులు దగ్గర పడ్డాయని సిపిఐ (ఎం) నాయకులు హెచ్చరించారు. ప్రజలకు జవాబు దారీగా ఉండాల్సిన కార్పొరేటర్ మరియు అధికారులు సమస్యలు పట్టించు కోకుండా వేలకు వేలు పన్నులు కడుతున్న ప్రజలకే తిరిగి నోటీసులు ఇవ్వడం సిగ్గుచేటు అని అన్నారు. పిల్లల్లో మీరు బయటికి రావద్దని ప్రజలకు నోటీసులు ఇవ్వడం ఏమైనా చర్య అని ఇప్పటికైనా అధికారులు తమ బాధ్యతగా స్థానిక సమ స్యలను పరిష్కరించక పోతే భవిష్యత్తులో సిపిఐ (ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతా మని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, స్థానిక నాయకులు పోతురాజు వెంకటి, చిలకల వెంకటేశ్వర్లు, ధనియాకుల నాగేశ్వంరావు, పెద్ది నాగయ్య, గాలి అంజయ్య, పందుల నాగమణి, వేదగిరి మురహరి, కుర్రి రామారావు, రేగళ్ల ఆది నారాయణ, పి వెంకట రెడ్డి, చిత్తారు వెంకటేశ్వర్లు, దొంతెనబోయిన వినోద్, పెంద్రగురువయ్యతదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుని వద్ద అన్న ప్రసాద వితరణ చేసిన గోగు పద్మ సత్తయ్య యాదవ్

**రామన్నపేట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** మండలంలోని బోగారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని వద్ద మాజీ ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య యాదవ్ వాళ్ళ కుమారులచే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సర్పంచ్ అంతటి పద్మా రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ మెంబర్లతో కలిసి మండపం దగ్గర గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని గణనాథుని కోరుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలతో కలిసి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమానికి కుల పెద్దలు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

### సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్



**కల్లూరు సెప్టెంబర్ 03(జనంసాక్షి)** ప్రభుత్వ పాఠశాలలు దేవాలయంగా గురువే దేవుళ్ళుగా భావించి ఉత్తమ క్రమశిక్షణతో కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీపీ ఎస్ పాఠశాలలో స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతినిధి వరక రామారావు ఆధ్వర్యంలో దాతలు నుండి సేకరించిన సుమారు 2.73 లక్షల విలువ గల 6000 నోటు పుస్తకాలు పలకలు స్టేషనరీ సామాగ్రిని మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అజయ్ యాదవ్ మాట్లాడుతూ ఒక పలక, ఒక బలపం, ఒక పుస్తకం అనే కార్యక్రమాన్ని చేపట్టి నిరుపేద పిల్లలకు సహాయం అందించడం గొప్ప విషయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలకు ఇలా నోటు పుస్తకాలు స్టేషనరీ సామాగ్రి సేకరించి పంపిణీ చేయడం శుభ పరిణామం అన్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చదువుకుంటూ ఫీజులు కట్టలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థుల కు ఆర్థికంగా చేయూతని అందించేందుకు దాతల నుండి ఆర్థిక సహాయం సేకరిం చి వారి అవసరాలను తీర్చటం విద్యను బలోపేతం చేయడమేనని అన్నారు. ఎంబిబిఎస్, ఐఐటి, నిట్ నర్సింగ్ తదితర కోర్సులు చేస్తూ ఇబ్బంది పడుతున్న విద్యార్థులకు వారి ఆర్థిక స్థితి పరిశీలించి వారి విషయాలను అమెరికాలోని దాతలు దృష్టికి తీసుకుపోయి వారిచ్చిన సహాయాన్ని ఆ విద్యార్థులకు చెక్కుల రూపంలో అం దించి ప్రోత్సహించటం అన్నది గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా నిట్ చదువుతున్న విద్యార్థి ఖమ్మం పాటీ యశ్వంత్ సాయి అనే విద్యార్థికి 62,500 చెక్కును వారి తల్లిదండ్రులకు సబ్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం చేపడుతున్న స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ వు య్యూరు శ్రీ వ్యాల్ కు బోర్డు సభ్యులు ఒక రామారావును అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.వరకా రామారావు మాట్లాడుతూ విద్యార్థులకు సహాయార్థం అందించిన ధాతల అందిరికి కృతజ్ఞతలు తెలుపుతూ, వచ్చే సంవత్సరం కూడా ఈ ఒక పలక, ఒక బలపం, ఒక పుస్తకం కార్యక్రమాన్ని కొనసాగించడం మన లక్ష్యం ఒక లక్ష పుస్తకాలు సేకరణ ద్యేయంగా ధాతల సహకారంతో ఈ లక్షాన్ని సాధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ వాలంటీర్లు, గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పొదిలిపద్మా, టీచర్స్, స్ఫూర్తి కుటుంబ సభ్యులు పిఆర్టియు మండల అధ్యక్షులు పాకాల రమేష్, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి విజయ్, సిపిఎం మండల నాయకులు కృష్ణార్జున రావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** నల్లగొండ పట్టణ శివారులోని ఎస్బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ పురుషులకు ఏసి, ఫ్రిడ్జ్ మెకానిక్ లో ఉచిత శిక్షణ అందిస్తున్నామని సంస్థ సంచాలకులు రఘుపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.శిక్షణ కాలంలో ఉచిత వసతి భోజనం కల్పిస్తామన్నారు. పదవ తరగతి పాసైన 18 నుండి 45 ఏళ్ల లోపు నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల వారు అర్హులని తెలిపారు.ఆసక్తి గల వారు సంస్థ ఆఫీసులో సెప్టెంబర్ 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్: 9701009265లో సంప్రదించాలని తెలిపారు.

## శ్రీ కోటమైసమ్మ అమ్మవారి హుండీ ఆదాయం 11.38 లక్షలు

**నిడమనూరు జనంసాక్షి:** శ్రీ కోట మైసమ్మ హుండీ ఆదాయం 11.38 లక్షల ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో ఎస్ నవీన్ కుమార్ అన్నారు. దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కే. భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన లెక్కింపు మార్చి 29 నుండి సెప్టెంబర్ 2 వరకు మొత్తం 11 లక్షల 38 వేల 210 రూపాయలు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. 10 లక్షల 97 వేల 820 రూపాయలు నోట్ల రూపంలో 40 వేల 390 బిల్లల రూపంలో ఆదాయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండరీ ట్రస్ట్ చౌటి ఆంజనేయులు, సిబ్బంది విఠల్, రమణ, శ్రీను, కోటయ్య ,రాజు తదితరులు పాల్గొన్నారు.



## తుంగతుర్తిలో మెయిన్ రోడ్డుకు మరమ్మతు పనులు వెంటనే చేపట్టాలి

### వినతి పత్రం సమర్పించిన అన్నెపర్తి జ్ఞాన సుందర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు



**తుంగతుర్తి సెప్టెంబర్ 3 (జనంసాక్షి)** తుంగతుర్తి మెయి న్ రోడ్డు గుంతల మయంగా మారి కోర్టు తో పాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిందని వెంటనే యుద్ధ ప్రాతిపదికన రోడ్డుకు మరమ్మతు పనులు చేపట్టాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞాన సుందర్ అన్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాగారం నుండి మద్దిరాల వరకు రోడ్డు మరమ్మతు లకు నిధులు మంజూరు అయిన ఇప్పటివరకు రోడ్డు నిర్మాణ పనుల కి మర మ్మతులు చేపట్టకపోవడం తో వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో వేసిన రోడ్లు మరమ్మతు లకు నోచుకోక పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉన్నాయని అన్నారు నిత్యం ఈ రోడ్డు గుండా అనేక వాహనాలు బస్సు లు ద్విచక్ర వాహనాలు వెళుతున్నాయని ఈ గుంతల గుండా ప్రయాణిస్తూ వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని అన్నారు ముఖ్యంగా ఆర్ అండ్ బి రోడ్డు అంబేద్కర్ విగ్రహం నుండి కోర్టు వరకు అధ్వానంగా ఉందని అన్నారు ఈ విషయంపై తాను ముఖ్య మంత్రి కి హైకోర్టుఫ ప్రధాన న్యాయ మూర్తి, రోడ్డు భవనాల శాఖ మంత్రి. రాష్ట్ర ఇంజనీర్ ఇన్ చీఫ్ కు వినతి పత్రం సమర్పించి నట్లు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులు ఆలస్యం కావడం వలన వాహన దారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు నాణ్యత లేని రోడ్లు వేయడం అవి వెంటనే గుంతలు పడడం వల్ల రోడ్లు అధ్వానంగా తయారవు తున్నాయన్నారు. ఈ విషయంపై వినతిపత్రం ఇవ్వడంతో స్పందించినరాష్ట్ర ఇంజనీర్ ఇన్ చీఫ్ మోస్ట్ అర్జెంట్ కంప్లిట్ ద ప్యాచ్ వర్క్ చేయాలని కిందిస్థాయి అధికారులను ఉత్తర్వులు ఆదేశించినట్లు తెలిపారు.



# ఇందిరమ్మ ఇళ్ల గ్రామ కమిటీని వెంటనే రద్దు చేయాలి

**మధిర, సెప్టెంబర్ 3 జనంసాక్షి:** రాయపట్నం గ్రామంలో అర్హులందరికీ ఇల్లు రాలేదని, ఇందిరమ్మ కమిటీలు వెంటనే రద్దు చేయాలని సిపిఎం డివిజన్ నాయకులు పాపినేని రామ నర్సయ్య అన్నారు. బుధవారం రాయపట్నం గ్రామస్తులు తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాయపట్నం గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు రాలేదని, అర్హత లేని వారికి ఇల్లు కేటాయించారని, అర్హత లేనివారిండ్లను రద్దు చేయాలని, దళితవాడపై వచ్చే వరద నీటి ప్రవాహాన్ని దారి మళ్ళించాలి, వెంటనే డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాలి,ఉపాధి పెండింగ్ బిల్లును వెంటనే ఇవ్వాలి, తడికల ఇళ్లకు, వితంతు, ఒంటరి మహిళలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి అని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మధిర తాసిల్దార్ రాంబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పెంటి వెంకట్రావు, తేలబ్రోలు రాధాకృష్ణ,ఎం జ్యోతి, కే అన్నమ్మ, పి మరియమ్మ, ఇనుపలూరి పుల్లమ్మ, ఎస్ సత్యవతి, పీ లక్ష్మి, దేవరకొండ రావులమ్మ ,ఎం సురేష్ ,గద్దల ఏసు పాదం, ఎం ఆదాం తదితరులు పాల్గొన్నారు.









## ఘనంగా మహానదాన కార్యక్రమం

మధిర, సెప్టెంబర్ 03 జనం సాక్షి: మధిర మున్సిపాలిటీ పరిధిలోని జిలుగుమాడు లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, సీనియర్ కాంగ్రెస్ నాయకులు యన్నం. కోటేశ్వరరావు- రజిని దంపతుల ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మధిర సీఐ.డి.రమేష్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ పట్టణ కమిటీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా ప్రారంభించారు. ఘనంగా జరిగిన ఈ మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామంలోని సుమారు 1500 మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిరువీధుల వెంకటేశ్వరరావు గారు, సీనియర్ టిడిపి నాయకులు రావూరి రంగరావు , యూత్ కాంగ్రెస్ నాయకులు దోర్నాల వెంకటరవి, కమిటీ సభ్యులు కంచర్ల శీను , వీరంశెట్టి సీతారామయ్య, చెన్నం శెట్టి నరేష్, తదితర కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సఫాయి కార్మికుల సమస్యలపై ఎంపీడీవోకు వినతి

**మునుగోడు సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** సఫాయి కార్మికుల సమస్యలపై తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా నాయకుల పిలుపుమేరకు మునుగోడు మండల అభివృద్ధి అధికారి యుగంధర్ రెడ్డికి సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికు లతో కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై మండల సిఐటియు అధ్యక్షులు పెరుమాళ్ళ రాజు, ఎర్రగోని లింగయ్య మాట్లాడుతూ పెండింగ్ వేతనాలు విడుదల చేయా లని ,గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల 5వ తారీఖున జీతాలు ఇవ్వా లని, ఉద్యోగ భద్రత, కార్మికు లకు దుస్తులు, సబ్బులు,బూట్లు మొదలైన వస్తువులు ఇవ్వాలని తదితర అంశాలపై మాట్లాడుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

## హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదానం

**కల్లూరు సెప్టెంబర్ 03(జనం సాక్షి)** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లంకి ఎస్టేట్ కాలనీ సమీపాన హనుమాన్ యూత్,గణేష్ ఉత్సవ కమిటీఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన మండపంలో శోభాయమానంగా కొలువైన విగ్నేశ్వరుని నవరాత్రి ఉత్సవాలు భక్తుల ఆగరాభిమానాలతో ఎనిమిది రోజులుగాఅంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు బుధవారం ఇటీవల వివాహం జరిగిన నూతన వధూవరులు బొల్లం అవినాష్ పూర్ణిమ దంపతులు,పీటలపై కూర్చొని అత్యంత భక్తిశ్రద్ధలతో వినాయకునికి సాంప్రదాయ బద్ధంగా వివిధ రకముల పుష్పములు, పత్రములు, పండ్లు,పసుపు ,కుంకుమ , అక్షింతలతో, పూజలు నిర్వహించారు. పొంగలి పులిహోర, ఉండ్రాళ్ళు నైవేద్యంగా సమర్పించారు. ధూప దీపములతోఅర్చకులు సౌమిత్రిరామాచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రాలతో, సాంప్రదాయ బద్ధంగా అష్టోత్తర శతనామావళి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల మండపాన్ని మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్కినేని కృష్ణ , ఆర్యవైశ్య ప్రముఖులు రిటైర్డ్ ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దార రామారావు, ఏనుగు సత్యంబాబు, బొల్లం రామారావు మండల కాంగ్రెస్ మహిళా నాయకురాలు లక్కినేని ఉమామహేశ్వరి, తదితరులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలతో కలసి గణేష్ మండపాని సందర్శించి విగ్నేశ్వరుని దర్శించుకుని గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈసందర్భంగా హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవాల నిర్వా కమిటీ భక్త బృందం మహిళల ఆధ్వర్యంలో సామాజిక సేవా దృక్పథకం కలిగిన మండల మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు లక్కినేని ఉమామహేశ్వరినీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లక్కినేని ఉమామహేశ్వరి,మాట్లాడుతూ సర్వ విఘ్నాలను తొలగించే వినాయకుని అనుగ్రహంతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని పుర ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, మహిళల భక్త బృందంతో కలిసి ప్రారంభించారు. సుమారు 600 మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లంకి ఎస్టేట్ హనుమాన్ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు బొల్లం రామారావుగౌడ్, బజ్జూరి గోపాలకృష్ణ, విగ్రహ దాత నోముల రామకృష్ణ మాధవి దంపతులు పానుగంటి కృష్ణయ్య, మిద్దె నాగరాజు, బొల్లం మల్లికార్జున్ పూజా దంపతులు , బొల్లం లక్ష్మణరావుధనలక్ష్మి దంపతులు, అమ్మిక శివ, మిద్దె పుల్లారావు, రేసు శేఖర్, బొడ్డు నవీన్ శ్రీలత దంపతులు, నన్నే బోయిన వెంకటేశ్వరరావు, బెల్లంకొండ శ్రీకాంత్, మిద్దె శివయ్య పాన గళ్ళ సత్యనారాయణ ఉషా దంపతులు., రేసు వెంకన్న, , ఆమ్మిక కృష్ణ , బొల్లం లక్ష్మి,, బొల్లం కౌసల్య, పానుగంటి రమాదేవి, బజ్జూరి కుమారి, శ్రీ లం సుబ్బమ్మ, జోనబోయిననానమ్మ,, బొడ్డు తిరుపతమ్మ, మిద్దె లక్ష్మి, మిద్దె సుజాత, బొల్లం శంకర్, రాధా దంప తులు,,రేసు శ్రీరామ్, పవన్, బండి సాయి, బొల్లం నాగేంద్ర కుమార్ గౌడ్,, బెల్లంకొండ శ్రీకాంత్ నాగ మణి, తేరాల మారుతి, నోముల రాటాలు, బందెల













రాజా, షేక్ సన్నీ, ,బడే పండు, నోముల వెంకటేశ్వర రావు జ్యోతి దంపతులు,గాలిబు, విజయలక్ష్మి, బజ్జూరి పద్మా , మిద్దె లక్ష్మి శివయ్య, ,రేసు కళావతి, గుడిద కృష్ణవేణి, కాంగ్రెస్ నాయకులు , పెద్ద బోయిన శ్రీని వాసరావు, తోట సుబ్బారావు, రాజబోయిన శ్రీనివాస రావు, బొల్లం మీసాల కృష్ణ, అబ్దుల్ హాబిబ్, అమ్మికా జానకి రామారావు, వెంకటేశ్వరరావు, శశి కుమార్., బొల్లంఉపేంద్ర,బొడ్డు కృష్ణ ,బొడ్డు చందర్ రావు , వడ్డే తిమ్మరాజు, బొడ్డు సైదులు, బొల్లం రాంబాబు, బొడ్డు చిన్నస్వామి, తేరాలరామయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్ధిదారులతో కలిసి నిర్మాణ పనులకు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి భూమిపూజ చేశారు. బుధవారం చివ్వెంల మండలంలోని తిమ్మాపురం, పాండ్య నాయక్ తండా, బూలకి తండా, జెండా భవ్ సింగ్ తండా గ్రామాలలో ముప్పని స్వాతి, కొమ్ము బక్కయ్య ధారవత్ సంధ్య తదితరుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం కొత్తగా మంజూరైన లబ్దిదారులకు రేషన్ కార్డులను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో ఇళు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు. త్వరగా ఇండ్ల నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ నాయుడు, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెన్న మధుకర్ రెడ్డి, నాయకులు పందిరి మల్లేష్ గౌడ్, ధారవత్ నాగు నాయక్, చత్రు నాయక్, మహేందర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నారెడ్డి మధుసుధన్ రెడ్డి, బొప్పని లలిత్ కుమార్, రణబోతు దయాకర్ రెడ్డి,కొమ్ము సతామ్మ, జాని, సురేష్, పార్వతి, సురేష్, వీరారెడ్డి, మస్తాన్,కోటయ్య, సోములు, దుర్గయ్య, సైదా సోమని నాయక్, మాజీ ఉప సర్పంచ్ ధారవత్ బాబునాయక్, హనుమాన్ నాయక్, హరిబాబు నాయక్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## సుందరయ్య నగర్ లో మహా అన్నదానం కార్యక్రమం





**మణుగూరు, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించు కుని సుందరయ్య నగర్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూవిఘ్నాలు తొలగించే విఘ్నేశ్వరుడు మన అందరి జీవితాలలో సుఖశాంతులు నింపాలని అన్నారు. వినాయక మండపం వద్ద గణపతి కి ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ప్రతి ఏడు భక్తుల సహాయ సహకారాలతో ఎంతో ఘనంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ గణనాథుడు అందరిని సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, దాతలు, పట్టణ ప్రముఖులు, సుందరయ్య నగర్ బాలాజీ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగ ఉపాధ్యాయులహక్కుల సాధన కొరకు

# పోరాటాలే శరణ్యం

## టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు



**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** మండల కేంద్రంలో జరిగిన టిపిటిఎఫ్ మండల శాఖ సమావేశంలో కమిటీ అధ్యక్షులు బానోత్ భోజ్యా,టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగరాంబాబు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం శాంతియుతమైన మరియు వ్యూహాత్మకమైన పోరాటాలే ప్రస్తుతం ఏకైక మార్గమని అన్నారు. ప్రభుత్వానికి పునరాలోచన కలిగించేలా ఉద్యమాలను ఉధృతం చేయవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ యు.ఎస్.పి.సి)ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు ఈనెల 23,24 తేదీలలో మండల తహసీ ల్దారు ద్వారా ముఖ్యమంత్రికి వినతి పత్రాలు సమర్పణఆగస్టు 1 జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయుల ధర్నా చేయాలని అన్నారు ఆగస్టు 23న ధర్నా చౌక్ హైదరాబాదు నందు మహా ధర్నాకు పిలుపునిచ్చామని తెలిపారు. పిఆర్సి,డి ఎ,లు మరియు పెండింగ్ బిల్లులువంటి పలు కీలక అంశాల సాధన కోసం ఉపాధ్యాయ సంఘాలు చిత్తశుద్ధితో కలిసికట్టుగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఈసం ముత్తయ్య, బి.రవి, రమేష్,కుమార్ రాజా,సంపత్, బావుసింగ్, రామయ్య, తులసిరామ్, చిన్న,శ్రీను,రాము,రవితదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం ఎంతో ముఖ్యం

### గ్రామీణ విశ్లేషణ పటం ద్వారా రైతులకు అవగాహనా కలిపిస్తున్న వ్యవసాయ డిగ్రీ విద్యార్థులు మరియు కె.వి.కె శాస్త్రవేత్తలు



**చింతలపాలెం (జనంసాక్షి)** గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం(రావే) లో భాగంగా ఆంధ్ర లయోలా కళాశాల చెందిన బి యస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థినిలు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు కె.వి.కె శాస్త్రవేత్త ఎ.నరేష్ తెలిపారు. సూర్యాపేట జిల్లా, చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో గ్రామీణ అవగాహన సదస్సు కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు పాల్గొని కార్యక్రమాన్ని పరిశీలించారు. వ్యవసాయ విద్యార్థినిలు గ్రామస్తులతో సంభాషించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిష్కార మార్గాలను గ్రామ పటం,వెన్ డయాగ్రమ్,పై చార్ట్,చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించి నట్లు తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి మరియు గ్రామంలోని రైతుల వర్గీకరణ, జనాభా భౌగోళిక ప్రాంతం,నీటి వనరులు, వ్యవసాయ దిగుబడులు,చీడ పీడల నివారణకు ఆచరిస్తున్న మొదలగు విధానాల అంశాలపై,పై-చార్ట్ లో చిత్రీకరించి రైతులకు అవగాహన కలిపించారు. అదేవిధంగా రైతులు ఎక్కువగా ఒకే పంట పండిస్తున్నారని దాని ద్వారా భూసారం తగ్గి, పంట చీడపీడలు ఎక్కువగా పెరిగి దిగుబడులు తగ్గుతున్నా యని తెలుపుతూ పంట మార్పిడి విధానాన్ని పాటించి దిగుబడులను పొందవచ్చు అన్నారు. రైతులు ఒకే పంట కాకుండా సమగ్ర వ్యవసాయం చేస్తూ సరియైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు పొందవచ్చునని, అదే విధంగా కెవికె గడ్డిపల్లి వారు రైతుల కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి కార్యక్రమంలో పాల్గొన్న ఎ.నరేష్ రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.నరేష్, సిహెచ్.నరేష్, ఆదర్శ్, అక్షిత్ సాయి, మాధురి, భవానీ మరియు గ్రామ రైతులు, వ్యవసాయ విద్యార్థినిలు పూజిత, నేహా ప్రియాంక, పద్మావతి, హారిక, శరణ్య,సుస్మిత పాల్గొన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే పాయం..




**మణుగూరు, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** మణుగూరు మండలం తిర్లాపురం గ్రామపంచాయతీ లో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంగ న్వాడికి భవనానికి బుధవారం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అంగన్వాడి అద్దె భవనం నుంచి శాశ్వత భవన నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. వారికి అన్ని రకాల వసతులు కల్పిస్తూ నూతన భవన నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహసిల్దార్ అద్దంకి నరేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, అంగన్వాడి సూపర్వైజర్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించిన మాజీ సీఎల్పీ నేత



**హాలియా సెప్టెంబర్ 3 జనంసాక్షి:** అనుముల మండలంలో , పరిధిలోని రామడుగు గ్రామ పంచాయతీలోని . కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి గారి తండ్రి మందడి అంజిరెడ్డి గారు నిన్న సాయంత్రం అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాలలు వేసి,నివాళులు అర్పించిన లిమాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దలు, నిమ్మల లక్ష్మారెడ్డి, కోటిరెడ్డి, జూపల్లి శ్రీనివాసులు, నకిరేకంటి సైదులు మాదిగ, చెరుపల్లి ముత్యాలు, చవ్వాకుల రాజు, ఓట్టికోటి శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రసాద్ నాయక్,సైదిరెడ్డి, బిక్షం రెడ్డి, యాదయ్య, వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# ఇక్కడ మహిళా ఓటర్లదే హవా

బోనకల్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి): బోనకల్ మండల వ్యాప్తంగా ఓటరు జాబితాలో మహిళల హవా కొనసాగుతుంది. మండలంలోని దాదాపు మెజారిటీ గ్రామాలలో మహిళా ఓటర్లదే పైచేయిగా నిలవడం విశేషం .పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 1158 మంది ఎక్కువగా ఉన్నారు. బోనకల్ మండల పరిషత్ కార్యాలయం అధికారులు విడుదల చేసిన జాబితాలో మొత్తం ఓటర్లు 36381 మంది ఉన్నట్లు తేల్చారు ఇందులో పురుషులు 17611 మహిళలు 18769 ఇతరులు 1 చొప్పున ఉన్నారు. బోనకల్ మండలంలోని మొత్తం 22 గ్రామాలు ఉండగా 20 గ్రామాలలో మహిళా ఓటర్లే ఎక్కువగా ఉండడం విశేషం. రాపల్లి గ్రామంలో పురుష ఓటర్లు పై చేయి సాధించగా, సీతానగరం గ్రామంలో సమాన స్థాయిలో స్త్రీ పురుషులు ఓటర్లు ఉన్నారు. ఈ సందర్భంగా ఇప్పుడు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా ఓటర్లే కీలకం కానున్నారని పలువురు మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.



## అన్నదానాలు మహా పుణ్యకార్యాలు

కోదాడ, సెప్టెంబర్ 3( జనంసాక్షి): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం అనంతగిరి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో డాక్టర్ మల్లెబోయిన అంజి యాదవ్ బుధవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లెబోయిన వెంకటేష్, ఆదిలక్ష్మి దంపతుల ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వెంకటేష్ బాబు మాట్లాడుతూ... అన్నిదానాల్లోకెల్ల అన్నదానం గొప్పదని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని విఘ్నేశ్వరుని ఆశీస్సులతో మాకు ఈ అదృష్టం దక్కిందన్నారు. మాకు వెన్నంటే ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న అంజి యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోలిశెట్టి కృష్ణయ్య, దొంగరి నాగేశ్వరరావు, గోళ్ళ సైదులు, జడా వీరయ్య, పోతర్ల శ్రీను, వాడకప్పుల నవీన్, సిర్ర వెంకయ్య, దండు లింగయ్య, కానసాని గోపి, నల్లమాది నాగరాజు, అల్లిబోయిన కోటయ్య, వంగాల ఉపేందర్, పవన్, శివ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తేల కంటి గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఆ.ర్డి.ఓ అశోక్ రెడ్డి..

### దసరా పండుగకు గృహప్రవేశాలు చేయాలి..



కనగల్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి) ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగామండలములోని తేల కంటి గూడెం గ్రామపంచాయతీని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు. కానీ ఇక్కడ కొంతమంది లబ్ధిదారులకు ఇల్లునిర్మించుకోవడానికి సొంత జాగా లేక నిరుత్సాహంతో ఉన్న లబ్దారులు సర్వేనెంబర్ 1427 లోని 1 ఎకరం పైచిలుకు ప్రభుత్వ భూమి ఇంటి స్థలాలకు అనువుగా ఉందని మాజీ సర్పంచులు బోగారి రాంబాబు, బిల్ల పాటి మోహన్ రెడ్డి ల ద్వారా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి ప్రభుత్వ భూమి ని సమగ్ర సర్వే నిర్వహించి నిరుపేదలకు అందేలా చూడాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు గుర్తించిన స్థలంలోని ప్రస్తుతం 44 ఇండ్లకు గాను 32 ఇండ్లు నిర్మాణ దశలో కొనసాగుతుండగా, 12 ఇండ్లు మేస్త్రీల కొరత కారణంగా నిర్మాణంలో ఆలస్యం అవుతున్నాయి. బుధవారం ఆర్డీఓ అశోక్ రెడ్డి మాట్లాడుతూ అధికారుల ద్వారా గుర్తించిన ఇంటి స్థలాల నివేదికను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి సూచనల మేరకు లబ్దారులకు పట్టాలు అందేలా చూస్తానని తెలిపారు అనంతరం ఇందిరమ్మ ఇళ్లను పరిశీలన చేశారు. లబ్ధిదారులు దసరా పండుగకు గృహప్రవేశం జరిగేల అధికారులు చొరవ చూపాలని కోరారు. ఆయన వెంట తాహ సిల్దార్ పద్మ, ఎంపీడీవో కే సుమలత, ఏ ఆర్ ఐ మర్రి యాదగిరి, సర్వేయర్ సైదులు, పంచాయతీ కార్యదర్శి క్రాంతి, లబ్ధిదారులు ఉన్నారు.

# బస్వాపురం ఉసిల్ల వాగు పైన హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ డిమాండ్



భువనగిరి రూరల్, సెప్టెంబర్ 3(జనం సాక్షి) భువనగిరి మండలం బస్వాపురం గ్రామంలోని ఉసిల్ల వాగు పైనుండి ప్రయాణికులు రాకపోకలు కొనసాగించడానికి " హై లెవెల్ బ్రిడ్జిని " నిర్మాణం చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సిపిఎం బస్వాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఉసిల్ల వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని కాల్వపైన ఉన్న చిన్న బ్రిడ్జి పైన నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ్మ పాల్గొని మాట్లాడుతూ బస్వాపురం గ్రామంతో పాటు ముత్తిరెడ్డిగూడెం, దాతర్ పల్లి గంగసానిపల్లి, జంగంపల్లి రాళ్లజనగాం గ్రామాలకు సంబంధించిన వందలాదిమంది ప్రజలు, వెహికల్స్ నిత్యము జిల్లా కేంద్రమైన భువనగిరితో పాటు వివిధ ప్రాంతాలకు ఈ రోడ్డు వెంటా ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు. బస్వాపురం ప్రభుత్వ పాఠశాలకు గ్రామ విద్యార్థులతోపాటు హుస్నాబాద్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ, ముంపు గ్రామమైన తిమ్మాపురానికి సంబంధించి అనేకమంది విద్యార్థులు కూడా ఆ రోడ్డులోని ఆవాగు దాటి స్కూలుకు వస్తారని తెలిపారు. వందలాది మంది విద్యార్థులు పై చదువుల కోసం, ఉపాధి కోసం అనేక మంది కార్మికులు, వృత్తిదారులు, పాల, కూరగాయల రైతులు నిత్యము భువనగిరి పట్టణానికి రాకపోకలు కొనసాగిస్తారని వీరందరూ కూడా చిన్నపాటి వర్షం పడిన, బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం, రాయగిరి చెరువులోకి కాల్వవ నుండి నీళ్ల వదిలిన ఆ వాగు వంతన దాటే పరిస్థితి ఉండదని అన్నారు. వర్షాలు వచ్చినప్పుడు చుట్టూ 15, 20 కిలోమీటర్లు తిరిగి ప్రయాణం కొనసాగించవలసిన పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వెలిబుచ్చారు. వాగు వచ్చినప్పుడు దానిని దాటుచుండగా అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారని, వాగు అవతల భాగంలో పంట పొలాలు ఉన్న రైతులు, పాడి రైతులు కూడ ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉసిల్ల వాగుపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలని తెలిపారు. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ విషయం గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వమన్న బాధ్యత తీసుకొని బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కొనసాగిస్తామని నర్సింహ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, మండల కమిటీ సభ్యులు మద్యపురం బాల్ నరసింహ, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, నాయకులు నరాల చంద్రయ్య, యం.డి బాబు, చిక్కుల రాజు, నరాల కొమరయ్య, దుర్గపతి శ్రీను, చిక్క మహేష్, ఎలగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### బూర శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరం



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): బూర శ్రీనివాస్ గౌడ్ జ్ఞాపకార్థం తాళ్లగడ్డ పాత డీఎస్పీ ఆఫీస్ సందులో గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యువ డాక్టర్ బూర శివ కుమార్ గౌడ్ నిర్వహణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పేద ప్రజలకు వైద్యం ఖరీదైంది కాబట్టి అన్ని రకాల అనారోగ్య సమస్యలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు ఇవ్వడం హర్షణీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత చిరంజీవి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కక్కిరేణి నాగయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు శనగాని రాంబాబు గౌడ్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, కక్కిరేణి సత్యనారాయణ, బూర వెంకన్న, డాక్టర్లు అయితగోని సందీప్, వట్టికొండ త్రినాథ్, శ్రీప్రియ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు బూర వంశీ, రాపర్తి శ్రీకాంత్, కక్కిరేణి శివ సంకీర్త్, బైరు మణిదీప్, వీరమను, నర్సింగ్ సందీప్, కక్కిరేణి దేవేందర్, పర్వతపు గణేష్, విజయ్ భాస్కర్, నవీన్, వెంకటేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

## మల్లె పాక సాయి బాబా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



**తుంగతుర్తి, సెప్టెంబర్ 3,(జనం సాక్షి):** నిరుపేద విద్యార్థులు చదువుకునే గిరిజన బాలికల గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు అన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... తుంగతుర్తి మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాల/కళాశాల పరిస్థితి అద్వాన్నంగా తయారైందని అన్నారు. పాఠశాలలో 600 మంది విద్యార్థులకు నాలుగే మరుగుదొడ్లు ఉండడం గురుకులాల పరిస్థితికి అద్దం పడుతుందని అన్నారు. పాఠశాల ప్రారంభించి నెలలు గడుస్తున్న ఉపాధ్యాయుల కొరత ఉండడంతో విద్యార్థులు చదువులకు ఆటంకం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి మండల కేంద్రంలో నాలుగు గురుకుల పాఠశాలాలు, ఒక కస్తూర్బా గాంధీ పాఠశాల ఉండగా ప్రతి పాఠశాలలో అపరిశుభ్రత కుట్టు మిటాడుతున్నాయని గురుకులాల విద్యార్థుల పరిస్థితులను చక్కబెట్టి నాథుడే లేదని అన్నారు. ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఆయన అన్నారు.జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గురుకులాలను సందర్శించి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**చౌటుప్పల్, సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జిబ్లక్ పల్లి గ్రామానికి చెందిన బోల్ల వెంకటేశం (59) ఈనెల 2న తన ఫ్యాషన్ ప్రో బైక్ పై కొయ్యలగూడెం గ్రామానికి ఫంక్షన్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా, మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఎల్లగిరి రోడ్డు వద్ద మలుపు తీసుకుంటుండగా జిబ్లక్ పల్లి నుండి ఎల్లగిరి వైపు వస్తున్న టిప్పర్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకటేశం తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో హయత్‌నగర్ నీలాద్రి హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు బోల్ల లోకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ముక్తేశ్వరం మేజర్ ను పరిశీలించిన అధికారులు

కోదాడ : సెప్టెంబర్ 03( జనం సాక్షి)
ముక్తేశ్వరం మేజర్, మైనర్ కాలువ పిల్లర్ కూలడం వలన నీళ్లు స్టోరేజ్ లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఎర్రవరం పిఏసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆదేశానుసారం బుధవారం డివిజనల్ ఇంజనీర్ సురేఖ, మరియు సూపర్వైజర్ వర్క్ ఇన్స్పెక్టర్ అధికారులు కాలువలో పగిలిన సిక్స్ సెల్ పిల్లర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ, కాలువ పై రైతులు పంట పొలాలకు వెళ్లాలంటే ఇబ్బందిగా మారిందని కాలువపై రెండు కిలోమీటర్ల మేర బిటి రోడ్డు నిర్మాణం, 6,వ కాలువ పూడిక పనులు చేయాలని రైతుల పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నలజాల రామారావు, మండాది శీను వీరేపల్లి నాగమోహన్రావు శ్రీను మరియు తదితరులు రైతులు ఉన్నారు.

# మండలంలో యూరియా కొరతను నివారించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య



**రామన్నపేట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** రామన్నపేట మండలంలో రైతులకు సరిపడ యూరియా సకాలంలో అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యూరియా కొరత విషయంలో కేంద్రంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ దోబూచులాడుతున్నాయని అన్నారు. అనేక మంది రైతులు రోజుల తరబడి వేచి చూసిన యూరియా అందడం లేదని దీనికి గల కారణాలను వెతికి సమస్యను నివారించాలని అన్నారు. బీజేపీ ఎంపీ లు మాట్లాడుతూ ఉక్రెయిన్, రష్యా యుద్ధం మూలంగా చైనా యూరియా ఆపిందంటూ హాస్యాస్పదంగా పొంతన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. రైతాంగానికి సరిపడా యూరియా అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందని అది సక్రమంగా రైతుల వరకు చేర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని అన్నారు. రామన్నపేట మండలంలో గత 20 రోజులుగా యూరియా కొరతతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, యూరియా సప్లై పై సమగ్ర విచారణ నిర్వహించాలని పక్కదారి పట్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో యూరియా కొరతను నివారించకుంటే సిపిఎం ఆధ్వర్యంలో రైతాంగాన్ని కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి,బోయిని ఆనంద్,కందుల హనుమతు,జంపాల అండాలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** గణేష్ నిమజ్జనంను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 45 వార్డులో మణి డెంటల్ హాస్పిటల్ సమీపంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వరసిద్ధి వినాయక కమిటీ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గణేష్ నవరాత్రులను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బీరెల్లి శేషిరెడ్డి, తండు మహేష్, పిల్లుట్ల రవి, సామ నవీన్ రెడ్డి, మధు, చిలకమర్రి మహేష్, అర్రూరి నరేష్, సుధాకర్, డాక్టర్ తన్నీరు ప్రసాద్, డాక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రతిభ కలిగిన క్రీడాకారులను తయారు చేయాలి

## మండల విద్యాధికారి కే శ్రీనివాస్



**తిరుమలగిరి (సాగర్) సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** ఉత్తమ ప్రతిభ కలిగిన క్రీడాకారులను తయారు చేయాలని మండల విద్యాధికా రి కే శ్రీనివాస్ అన్నారు. ఈ సంవత్సరం నియోజకవర్గం స్థాయి స్కూల్ గేమ్స్ తిరుమలగిరి (సాగర్) మండలంలో నిర్వహిస్తున్నందున పోటీలకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయుల సన్నాహక సమావేశాన్ని బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల పోటీలను ఎటువంటి పక్ష పాత వైఖరి అవలంబించకుండా , ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారు లకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని , ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోటీలు జరుపుతామన్నారు. క్రీడా కారుల ఎంపికలో సెలెక్టర్లు నిస్పక్ష పాతం గా వ్యవహరించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ సత్యనారాయణ , నల్గొండ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి విమల , మిర్యాలగూడ డివిజన్ మాజీ హెచ్ఎఫ్ సెక్రటరీ కోడుమూరు వెంకట్రామిరెడ్డి, డివిజన్ ఎస్జీఎఫ్ సెక్రటరీ శోభారాణి , నారాయణరెడ్డి, అనుముల యుగంధర్ రెడ్డి, మజ్జిగపు కర్ణాకర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి , శ్యామలాదేవి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను బద్నాం చేయాలనే కాంగ్రెస్ కుట్రలు

## కాంగ్రెస్ వేసిన కాళేశ్వరం కమిషన్ అంతా ట్రాష్ : మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను బద్నాం చేయాలనే కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం సుభాష్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేసి వారిని పోలీసు స్టేషన్ కి తరలించారు. తదనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు నిలిపిన కేసీఆర్ పై కుట్రలను యావత్ రాష్ట్రం జీర్ణించుకోలేకపోతున్నదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ పై సిబిఐ ఎంక్వైరీ వేయడం సిగ్గు చేటని ప్రభుత్వాన్ని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఆంధ్రా మీడియాను అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ నాయకులపై విషం చిమ్మిస్తున్నాడని, ఆరు గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చలేకే కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని విమర్శించారు. రేవంత్ రెడ్డి, మోడీతో లోపాయికారి ఒప్పందం చేసుకుని కేసీఆర్‌ను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ వేసిన కాళేశ్వరం కమిషన్ అంతా ట్రాష్ అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతన్నలు తల్లడిల్లి పోతున్నారని, నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా, పంట పెట్టుబడి సాయం అందించకుండా, సకాలంలో ఎరువులు అందించకుండా రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నది కాంగ్రెస్ సర్కార్ కాదా అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా బీఆర్ఎస్ పార్టీ ధీటుగా ఎదుర్కొంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మందడి సాగర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్, మెట్టు శ్రీనివాసరెడ్డి,ఎస్.కె చాంద్, దోమల సతీష్, వేమవరం సుధీర్ బాబు,సాల్వేర్ అశోక్,ఎండి ఆమీర్, కోళ్ల స్వామి, బందెల యాదయ్య, కన్నెబోయిన బలరాం,జాడ సంతోష్,బత్తుల వెంకన్న, జంగిలి నరసింహ, మల్లేశం, రాము,అల్లయ్య,నరేందర్, శివప్రసాద్, సుధాకర్ రెడ్డి, ముక్కామల నరేందర్ , లక్ష్మణ్, శ్రీధర్, అమరేందర్ రెడ్డి,రమేష్,వెంకటేశం,భాస్కర్ గర్దాస్ విక్రమ్, అశోక్, రాఘవరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమంతుని గుడి లేని గూడెం ఉండొచ్చు ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదు : సీఎం రేవంత్ రెడ్డి





చూస్తే చాలా సంతృప్తి ఉందని, జూబ్లీహిల్స్ లో తన ఇంటి గృహప్రవేశం నాడు ఉన్న సంతోషం కంటే నేడు పేద ప్రజల గృహప్రవేశం చూస్తుంటే ఇంకా ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం తెలిపారు. రాష్ట్రమంతా అసెంబ్లీ నియోజక వర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తే, అశ్వారావుపేట లో మాత్రం 4500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. 100 నియోజకవర్గాలలో 20 వేల కోట్లు పైగా ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను నిర్మిస్తున్నామని, 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలను పెంచడం జరిగిందని అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేసి నాణ్యమైన నైపుణ్య శిక్షణ అందించి మంచి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. పేదలు చదువుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. యువత చదువు పై దృష్టి పెట్టాలని, మనం పది మందికి సహాయం చేసేటట్లు ఎదగాలని, దానికి విద్య చాలా అవసరమని అన్నారు. రాబోయే 10 రోజులలో నియోజక వర్గాల వారీగా ఎంపీలను, ఎమ్మెల్యేలను పిలిచి పరిష్కరించాల్సిన సమస్యలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను, ఇంచార్జి మంత్రిలను ఆదేశించారు. జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పాలకులు పేద ప్రజలను డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసాలకు గురి చేశారని విమర్శించారు. గతంలో వైఎస్సార్ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించారని తెలిపారు. ప్రస్తుతం అదే తరహాలో మన రేవంతన్న గూడు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని ఆయన తెలిపారు.

రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల ఆత్మ గౌరవాన్ని కాపాడే దిశగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని అన్నారు. మొదటి ఏడాది ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు గిరిజన నియోజకవర్గాలలో అదనపు ఇండ్లు మంజూరు చేయాలని అశ్వరావుపేటకు 1000 ఇందిరమ్మ ఇండ్లను అధికంగా అందించామని, ఐటీడీఏ పరిధిలో 25 వేల ఇండ్లు, చెంచుల ఉప కులాల వారికి 13 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. 22 వేల 500 కోట్ల రూపాయలు మొదటి విడతలో ఖర్చు చేస్తూ పేదలకు ఇండ్లు నిర్మిస్తున్నామని అన్నారు.

ఖమ్మం ఎంపి రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, 55 లక్షల మంది పేద కుటుంబాలకు జీరో కరెంట్ బిల్లు వస్తుందని, 4 వేల కోట్ల సంవత్సరానికి ఖర్చు చేస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, 14 వేల కోట్లతో సన్న బియ్యం, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం అమలు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.

అశ్వారావు పేట ఎమ్మెల్యే ఆది నారాయణ మాట్లాడుతూ నేడు ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పేదలకు చేరాయని అన్నారు.

చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరు చేశామని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా . నేడు గృహ ప్రవేశం జరుపుకున్న లబ్ధిదారుల్లో ఆనందం కనపడింది అని అన్నారు.

కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అనేక పోరాటాలు చేసిన ముఖ్యమంత్రి పరిపాలన వచ్చిన తర్వాత సంయమనం కొల్పోకుండా ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగిస్తున్నారని అన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, అర్జి పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పేదలకు సన్న బియ్యం సరఫరా, రైతు రుణమాఫీ,రైతు భరోసా వంటి అనేక హామీలను నెరవేర్చడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు కోరం కనకయ్య, పినపాక పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హౌసింగ్ ఎండి. విపీ గౌతం, అదనపు కలెక్టర్ లు, మృణాల్ శ్రేష్ట, స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై సీఎం సభలో నిరసన

ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టు సంక్షేమం కోసం పనిచేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరిస్తుందని అన్నారు. భద్రాద్రి జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం పది ఎకరాల భూమి కేటాయించి ఏళ్ళకేళ్ళు గడుస్తున్నా కోర్టు కేసుతో ముడి పెడుతున్నా రన్నారు. దీంతో జర్నలిస్టుల చిరకాల కోరిక అయిన సొంతింటి కల నెరవేరేలా కనబడడం లేదని అందుకే సీఎం సభలో జర్నలిస్ట్ ల సమస్య తెలిసేటట్లు శాంతియుతంగా ప్లకార్డులతో నిరసన తెలిపామని జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ అన్నారు. నిరసన ఆపేందుకు అక్కడికి వచ్చిన పోలీసులతో కనీసం మా ఆవేదన సీఎం రేవంత్ రెడ్డికి చేర్చాలని కోరారు. ఇప్పటికే అనేకసార్లు జిల్లా మంత్రులకు సమాచార శాఖ మంత్రివర్యులు అయిన పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సైతం విన్నవించుకున్నామని ఇప్పటికైనా వెంటనే జర్నలిస్టులకు కేటాయించిన చోట స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, జర్నలిస్టులకు అక్రిడేషన్లు సైతం వెంటనే అందించాలని కోరారు. కార్యక్రమంలో దుద్దుకూరు రామారావు, లక్ష్మణ్, ఈశ్వర్, శంకర్, నరసింహారావు, అశోక్, జానీ, వెంకట్, ఏర్పుల సుధాకర్, నాని, జంపన్న నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్చార్జి ఎంపీఓగా వీరబాబు బాధ్యతలు స్వీకరణ




**కనగల్, సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**
మండల పంచాయతీ అధికారిగా ఎం వీరబాబు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలప్రకారం బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈయన కనగల్ గ్రామపంచాయతీ కార్యదర్శుల ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎంపీఓగా పనిచేసిన సుమలత ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వర్తిస్తుంది. పంచాయతీ కార్యదర్శులు ఎస్కే కాసిం, ఎస్ నరసింహారెడ్డి, రాజేందర్ రెడ్డి, సహా పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వీరబాబు కి అభినందనలు తెలిపారు.

## వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆర్డీఓలతో, తహసీల్దార్లతో వెబ్ ఎక్స్ ద్వారా భూ భారతి, ప్రజవాణి అర్జీలు, ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక సరఫరా, మీసేవ సర్టిపికెట్ల పెండింగ్ పై సమావేశం నిర్వహించారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన ఆర్జీలపై రెవెన్యూ డివిజనల్ వారీగా సమీక్షిస్తూ చాలా రోజులుగా పరిష్కారం కానీ భూ సమస్యలకై భూ భారతి చట్టం రూపొందిచటం జరిగిందని అన్నారు. ఒకవేళ తిరస్కరణకు గురైన ఆర్జిలకు సరైన కారణాలతో వివరించాలని సూచించారు. ఆర్ఎస్ఆర్ అదనపు నమోదులున్న సర్వే నెంబర్లను గ్రామాల వారీగా గుర్తించి, రికార్డులు పరిశీలించి, క్షేత్రస్థాయి పర్యటన చేసి భూమిలేని రైతులకు నోటీసులు జారీ చేసి తొలగించాలని అన్నారు. అదేవిధంగా ఎవరికైతే ఆన్ లైన్ లో నమోదు కావాలో వారి పేర్లు నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయి ప్రజావాణి, జిల్లా ప్రజావాణిలలో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని అన్నారు. ఎక్కడో మారుమూల ప్రాంతం నుండి జిల్లా కేంద్రానికి వచ్చి వారి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని పేర్కొన్నారు. ఎంతో ఆశతో వచ్చి అర్జీలను సమర్పిస్తున్నారని అట్టి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెవిన్యూ అధికారులు రైతులకు సహాయపడే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. స్లాట్ బుక్ చేసిన లబ్ధిదారులకు ఆ రోజే రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని, ఒకవేళ తహసిల్దార్ అందుబాటులో లేకపోతే డిప్యూటీ తహసీల్దార్ కు ఇన్చార్జి ఇవ్వాలని అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో రోజువారి రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఒక రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. ఆయన గానీ,ఆర్డీవోలు గాని తనిఖీలు చేసినప్పుడు అట్టి రిజిస్టర్ ని పరిశీలించడం జరుగుతుందని అన్నారు. పలు ప్రభుత్వ అభివృద్ధి పనులకు కావలసిన భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. హైకోర్టు, సివిల్ కోర్టు, లోకాయుక్త, హెచ్ఆర్సి లకు సంబంధించిన కోర్టు కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. మీ సేవ ద్వారా చేసుకున్న ఆదాయ, కుల ధ్రువీకరణ, రెసిడెన్సి లాంటి సర్టిఫికెట్లను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడే ఆమోదం తెలపాలని సూచించారు. పేదవాని సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని,వాటి నిర్మాణం కొరకు ఇసుక ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. కాబట్టి రెవెన్యూ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఎంపీడీవోలను సమన్వయం చేసుకుంటూ, పంచాయతీ సెక్రెటరీల ద్వారా గ్రామాల వారీగా సమాచారం తీసుకొని ప్రతి ఇంటికి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు.

## విద్యార్థులకు రక్త నమూనా పరీక్షలు

**కనగల్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
కనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. కనగల్ ప్రాథమిక వైద్య కేంద్రంలోని ల్యాబ్ టెక్నీషియన్ మహమ్మద్ సుబ్ రు సమక్షంలో విద్యార్థులకు %ూ,దీ,ూందీ%,0 పాజిటివ్ రక్త నమూనాల పరీక్షలను చేపట్టారు. ఆపదలో ఉన్న వారికి రక్త దానం చేస్తే ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రాణదాతగా నిలుస్తారని పాఠశాల ఉపాధ్యాయుడు ఆరూరి జానయ్య అన్నారు. మొదటగా ల్యాండ్ స్టిన్నర్ అనే శాస్త్రవేత్త రక్త నమూనాలను కనుగొన్నట్టు జానయ్య విద్యార్థులకు తెలియజేశారు ఈకార్యక్రమంలో హెచ్ఎం సృజన కుమారి నర్సి రెడ్డి, కర్ణాకర్, కవిత, వాకుల రాణి, సహొపాధ్యాయులు ఉన్నారు.



# జిల్లా కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలి

### తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్



**భువనగిరి సెప్టెంబర్ 3, (జనంసాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్థలం కేటాయించి, నూతన ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు.బుధవారం రోజున ఎస్వి కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రంలో వార్త సేకరణలో భాగంగా పనిచేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనం లేక ఇబ్బందులు పడుతున్నారని, కనీస మౌలిక వసతులు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పలు రాజకీయ పార్టీలతో పాటు విద్యార్థి, యువజన, కార్మిక, కర్షక, ప్రజా సంఘాలు, ఉద్యోగ, నిరుద్యోగ సంఘాలు మహిళ సంఘాల నాయకులు నిర్వహించే ప్రెస్ వేదిక లేకపోవడంతో ప్రజా సమస్యలను నిర్భయంగా చెప్పడానికి ప్రెస్ క్లబ్ ఎంతో అవసరమని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఈ సమస్యను గుర్తించి ప్రభుత్వం జిల్లా కేంద్రంలో నూతన ప్రెస్ క్లబ్ భవనానికి శ్రీకారం చుట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేయు జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్స్యాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ప్రచార కార్యదర్శి భైరపాక సిరియల్, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ రఫీద్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్, బూడిద బలరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**మునగాల, సెప్టెంబర్ 04 (జనంసాక్షి):**

మండల కేంద్రంలోని శివాజీ యూత్ ఆధ్వర్యంలో బుధవారం రోజు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విగ్రహదాత వల్లోజు వెంకటకృష్ణ జానకి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వల్లోజు వెంకటకృష్ణ మాట్లాడుతూ, అన్ని దానాల కన్న అన్నదానం చాలా గొప్పదని, గణేశ్ నవరాత్రుల్లో భాగంగా శివాజీ యూత్ కమిటీకి సహకరించిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఇలానే ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో గణేష్ నవరాత్రులు జరగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, సామాజిక కార్యకర్త గంధం సైదులు, దండి పుల్లయ్య, అనంతుల సత్యం, శెట్టి గిరి, కుందూరు వీరభద్రం, తూముల మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ నాయకులు పసుపులేటి గోపి, కె. సీతారాములు, వెంకట్రామ నరసయ్య, కాసర్ల వెంకట్, తాటికొండ సురేష్, కుందూరు కాళేశ్వరరావు, పత్తిపాటి గోపి, కె. విజయ్, దండి మురళి, గంధం మహేష్, తన్నీరు ఉపేందర్, అఖిల్, కాసర్ల భరత్, మధు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## 13న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష



**రామన్నపేట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**

ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వి నియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ కోర్ట్ జడ్జి ఎస్. శిరీష సూచించారు. బుధవారం రామన్నపేట సర్కిల్ పరిధిలోని పోలీస్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్జీ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న కేసులు వేగవంతంగా పరిష్కారం అయ్యేలా అన్ని విభాగాల అధికారులు, న్యాయవాదులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకోవడానికి కక్షిదారులకి అవగాహన కల్పించా లని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అవినాష్, రామన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, మోత్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేష్, రామన్నపేట, వలిగొండ, అడ్డగూడూర్ ఎస్ఐ లు నాగరాజు, యుగేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 5న వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలి



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

సూర్యాపేట పట్టణంలో గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమంను నిర్వహించాలని భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు అనంతుల కృపాకర్, ప్రధాన కార్యదర్శి రంగారాజు రుక్మారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో దాదాపు 450 విగ్రహాలు ఏర్పాటు చేశారని తెలిపారు. నవరాత్రుల పూజలు నాలుగో తారీకుతో ముగుస్తాయని, 5వ తేదీన గణేష్ నిమజ్జన శోభాయాత్రను అత్యంత వైభవంగా శోభాయమానంగా నిర్వహించాలన్నారు. సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ లో విగ్రహాల నిమజ్జనం చేయాలని పిలుపునిచ్చారు. నిమజ్జనం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్పి సహకారంతో 14 ప్రభుత్వ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో మినీ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. వేదాంత భజన మందిరం మట్టి గణపతి పూజల ముగిసిన తర్వాత ఊరేగింపుగా పూల సెంటర్ వద్ద శోభాయాత్ర మొదలవుతుందని తెలిపారు. శోభా యాత్ర కార్యక్రమంలో సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వారు తెలిపారు. అనంతరం రూట్ మ్యాప్ ను వివరించారు. 7న గ్రహణం ఉందని, గ్రహణం ముందు, మరుసటి రోజుల్లో గణేశ్ విగ్రహాలకు పూజలు చేయడం మంచిది కాదన్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులందరూ వినాయక విగ్రహాలను శుక్రవారం నాడే నిమజ్జనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి గణేష్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు చల్లమల్ల నరసింహ, దంతాల రాంబాబు, బైరు వెంకన్న, కార్యదర్శి గండూరి రమేష్, భువనగిరి సృజన్, కారింగుల ఉపేందర్, విహెచ్ పీ జిల్లా అధ్యక్షులు చీకూరి కృష్ణ, కోడి లింగయ్య, గుండా వెంకన్న, మహంకాళి సోమయ్య, బైరు విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలి



**మునగాల, సెప్టెంబర్ 3(జనంసాక్షి):**

గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకు బడ్జెట్ కేటాయించాలని, గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రాధాకృష్ణ మాట్లాడుతూ, గ్రామ పంచాయితీ కార్మికులకు రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కనీస వేతనం అమలు చేస్తామని, హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తామని అనేక హామీలను తమ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. 2025 జనవరిలో కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా నేరుగా ప్రభుత్వమే కార్మికులకు అకౌంట్లో వేతనాలు వేస్తామని చెప్పడం జరిగింది. అది ఇప్పటికీ సరిగా అమలుకు నోచుకోలేదన్నారు. పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని కారోబార్ బిల్ కలెక్టర్ ను సహాయ కార్యదర్శులుగా నియమించాలని అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ బందారు గురవమ్మ, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్ నాగార్జున, మామిడి వెంకన్న, కమిటీ సభ్యులు వి వెంకటేశ్వర్లు, పి నరసయ్య, ఎస్ రఘు, ఎం ముత్తయ్య, సాగర్, ఎస్ నాగరాజు, ఎం మరియమ్మ, విమల, కుమారి, డి రవి తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సకల విఘ్నాలను తొలగించే వినాయకుని విగ్రహంను నెలకొల్పి గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రెడ్ బకెట్ ఎదురు సందులో పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పట్టణ పద్మశాలి యువజన సంఘం నాయకులు బాల్నె క్రాంతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గణేశుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లమల్ల నరసింహ, పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మిట్టకోల యుగంధర్, మిట్టకోల ఉపేందర్, పట్టణ క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్, మాజీ కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, గండూరి రమేష్, పట్టణ పద్మశాలి సంఘం కార్యదర్శి యలగందుల సుదర్శన్, దూలం నగేష్, ఏల్లె సత్యనారాయణ, కదారి భిక్షం, పున్న వెంకన్న, చిలువేరు నరసింహారావు, యెన్నం ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవి మీద తప్ప, ప్రజా సమస్యల మీద సోయి లేని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి రాజీనామా చేయాలి

## - బిజెపి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి..




**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 3. (జనం సాక్షి):** బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సంస్థాన్ నారాయణపురం మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో సంస్థాన్ నారాయణపురం మండలం సస్థానిక సమస్యల మీద నిరసన ర్యాలీ,తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నారాయణపురం మండలం హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్నా ఇటు కృష్ణానది అటు మూసీ నదికి మధ్యలో ఉన్న ఈ మండలంలోని గ్రామాలు ఎడారులను తలపిస్తున్నాయని ఇక్కడ రైతులు సాగునీరు లేక హైదరాబాద్ వలస వెల్లి కూలీ పనులు చేసుకునే దౌర్భాగ్య పరిస్థితి ఇక్కడి రైతన్నలకు ఉంది ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి మీద ఉన్న సోయి ప్రజా సమస్యల మీద లేదు కాబట్టి ఆయన వెంటనే రాజీనామా చేయాలని ఈ జిల్లా మంత్రులు ప్రజల సమస్యలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని నారాయణపురం మండల రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను తీర్చడం కోసం నారాయణపురం మండలానికి శివన్న గూడెం ప్రాజెక్టు నుండి ఎత్తిపోతల ద్వారా రాచకొండ గుట్టల్లో రిజర్వాయర్ ను ఏర్పాటుచేసి అక్కడి నుండి గొలుసుకట్టు చెరువుల ద్వారా నారాయణపురం మండలంలోని వివిధ గ్రామాలకు సాగునీరును అందించడం ద్వారా రైతాంగానికి మేలు జరగడంతో పాటు ఈ ప్రాంత భూగర్భంలో ఉన్న ఫ్లోరైడ్ భూతాన్ని తరిమి కొట్టవచ్చునని ఆయన అన్నారు అదేవిధంగా మండల కేంద్రం నుండి జనగాం గట్టుపల్ చండూరు వరకు మరియు గుడిమల్కాపురం నుండి సర్వేల్ గుజ్జ మునుగోడు వరకు ఉన్న రోడ్లను విస్తరించాలని వాటితో పాటుగా వివిధ గ్రామాలలోని లింకు రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఈ ఉమ్మడి నల్గొండ జిల్లాలో పేరుకు ఇద్దరు మంత్రులు ఉన్నా ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడం సిగ్గుచేటని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు ఉత్తంకుమార్ రెడ్డిలను దుయ్యబట్టారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని అందులో ప్రధానమైనటువంటి మహాలక్ష్మి పథకం ద్వారా 2500 ప్రతి మహిళకు ప్రతి నెల అందించాలని, 4000 రూపాయల పింఛన్లు వెంటనే అమలు చేయాలని, రైతు రుణమాఫీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని,కౌలు రైతులకు 15000 రూపాయలు వెంటనే అందించాలని, వ్యవసాయ కూలీలకు 12,000 రూపాయలను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని, కాలేజీకి వెళ్లే విద్యార్థులకు స్కూటీలు అందించాలని, కళ్యాణ లక్ష్మిలో భాగంగా లక్ష రూపాయలతో పాటుగా తులం బంగారం అందించాలని,చేనేత కార్మికుల లోన్లను మాఫీ చేయాలని,గీత కార్మికులకు టీవీఎస్ ఎక్సెల్ తో పాటు సేఫ్టీ కిట్లను అందించాలని, విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలని,ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ హామీలన్నీ నెరవేర్చలేనియెడల ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడూ ఉద్యమిస్తూనే ఉంటుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నారాయణపురం మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,వంగరి రఘు,తంగేళ్ల సత్తయ్య,జక్కర్తి బిక్షం,నందగిరి జగత్ కుమార్,ఆత్కూరి రాములు,బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్,గొల్లూరి యాదగిరి సాగర్,సంపతి సుధాకర్ రెడ్డి కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్,ఎలిజాల శీను ,సుర్వి వెంకటేష్ గౌడ్ భూసా శ్రీను,నర్రి లక్ష్మీనరసింహ,కోడూరు బీరయ్య, సూరపల్లి సరిత జవహర్,జర్పుల వినోద్ కుమార్, ఉష్కాగుల గిరిబాబు గౌడ్,కొర్ర నరేందర్ నాయక్, ఆంబోతు హాతిరాం నాయక్,గూడూరు మంజునాథ్ రెడ్డి,సంగిశెట్టి లక్ష్మీనారాయణ,బద్దం యాదయ్య గౌడ్,వీరమళ్ళ జంగయ్య గౌడ్, సుర్వి లింగ స్వామి గౌడ్,గూడెల్లి బాలరాజు,శిఖలం మెట్ల వెంకటేష్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,భూత్ అధ్యక్ష, కార్యదర్శులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుర్రం సుధాకర్ రెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు

## నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి







**మాడ్గులపల్లి సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** నమ్మిన సిద్ధాంతం కోసం ఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తుదిశ్వాస వరకు అంకిత భావంతో పని చేసిన సౌమ్యుడు, మృదుబాషి భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గుర్రం సుధాకర్ రెడ్డి మరణం బాధాకరం, పార్టీకి తీరని లోటు అని నల్లగొండ మాజీ శాసన సభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మాడ్గుల పల్లి మండలం చెర్వుపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుర్రం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. స్థానిక పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసున్న నల్లగొండ మాజీ శాసనసభ్యుడు భారత రాష్ట్ర సమితి నియోజక వర్గ ఇంచార్జ్ కంచర్ల భూపాల్ రెడ్డి బుధవారం చెర్వుపల్లి గ్రామంలో సుధాకర్ రెడ్డి నివాసంలో మృతుని పార్థివ దేహాన్నిసందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్య వచనాలు చెప్పి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం నిబద్ధత పనిచేసిన సుధాకర్ రెడ్డి మరణం భారత రాష్ట్ర సమితికి తీరని లోటు అన్నారు. ప్రతిక్షణం చెర్వుపల్లి గ్రామ ప్రజలసమస్యల పరిష్కారం కోసం తమను కలిసే సుధాకర్ రెడ్డి గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా విశేషకృషి చేశారని ఆయన మరణం తమకు తీరని లోటని సుధాకర్ రెడ్డి.ఆశయ సాధన కోసం స్థానిక నాయకత్వం కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కోరారు. మృతుని ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాడ్గులపల్లి మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షు రాలు సూదిరెడ్డి.సుమలత-శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ కందిమళ్ళ రేణుక -నరేందర్ రెడ్డి, వెన్న శ్రవణ్ రెడ్డి, నల్లగోండ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బోనగిరి దేవేందర్ మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మేకల అరవింద్ రెడ్డి,స్థానిక తాజా మాజీ సర్పంచ్, బొర్రాజుసైదమ్మ-సైదులు యాదవ్ ఎర్రమాద సైదిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు, గుర్రం వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న

- కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి
- స్థానిక ఎస్సై ఎస్ఐ జగన్

**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 3. ( జనంసాక్షి):** సంస్థాన్ నారాయణపుర%శీ% మండల కేంద్రం లోని చౌరస్తా యువజన సమాఖ్య ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, స్థానిక ఎస్సై జగన్ గారు హాజరై ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చౌరస్తా యువజన సమైక్య సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.











# ఘనంగా గణనాథునికి పూజలు

- మూడో వార్డులో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహణ
- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):** పట్టణంలోని మూడో వార్డులో గణనాధునికి ఘనంగా పూజలను నిర్వహించారు. బుధవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. అనంతరం పట్టణ ప్రముఖులకి స్వామివారి వస్త్రంతో గణేష్ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ్ కుమార్ దేశ్ముఖ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గణేష్ నగర్ ఉత్సవ కమిటీ



## గణేష్ మండపాలకు మాజీ సర్పంచ్ రూ.25 వేలు వితరణ

కారేపల్లి, సెప్టెంబర్03(జనంసాక్షి) : కారేపల్లి మండలం మాదారం గ్రామ పంచాయితీలోని గణేష్ మండపాలకు మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్-ఉమారాణి దంపతులు బుధవారం రూ.25వేల ఆర్థిక సాయం అందజేశారు. గ్రామపంచాయతీలోనిమాదారం ఎస్టీ కాలనీ గణేష్ మండపానికి రూ.10 వేలు, ఎస్టీ బంజార కాలనీకి రూ.3016, బీసీ కాలనీ-1,2 లకు రూ.2016 చొప్పున, గోవిందుతండా గ్రామంలోని మండపాలకు రూ. 8వేలను అందజేశారు. ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్ర శీను, సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ, కిసాన్ కిట్ జిల్లా కార్యదర్శి మాదారం గ్రామ శాఖ అధ్యక్షులు కిలారి అప్పారావు, కాసాని లక్ష్మీనారాయణ, బట్టు సంగయ్య, ఎస్.కె.బందేలి, పోతనబోయిన రవి, కావేటి నాగేశ్వరరావు, అజ్మీర మోతిలాల్, మూడు భాను, బీ.రవి, భోగి భద్రయ్య, రావుల నాగయ్య, బట్టు నరసయ్య, బానోత్ శ్యామల, దుప్పటి గోవిందు, పోతనబోయిన సహదేవ్, పావురాలు శేషబాబు, కావేటి రాములు, పూణె ఎర్రయ్య పూణెం నరసింహారావు, చీమల శీను, మునీందర్, గణేష్, సంజు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో జీపీ వర్కర్ల ధర్నా

### కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



కారేపల్లి, సెప్టెంబర్ 03(జనంసాక్షి) : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కారేపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట జీపీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్బంగా సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు దశలవారి అందోళన, సమ్మె సందర్భంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు కార్మికులతో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయకుండా మోసం చేస్తున్నాయన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వర్తించే పీఎఫ్, ఈఎస్ఐ, భీమా వంటి సౌకర్యాలు కల్పించక పోవటం రాజ్యాంగ విరుద్దమన్నారు. కార్మికులన శ్రమను దోచుకోవటానికి మల్టీపర్పస్ విధానాన్ని, పని గంటల పెంపును తీసుకవచ్చిందన్నారు. వేతనాలు అందక కార్మిక కుటుంబాలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. అనంతర ఎంపీడీవో వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో యూనియన్ సింగరేణి మండల అధ్యక్ష కార్యదర్శులు ఎస్.నాగేశ్వరరావు, ఎస్కె హుస్సేన్, నాయకులు బాలయ్య, జి.శ్రీను, గౌతమ్, మంగీలాల్, హేమ్‌చంద్, ఆదెర్ల శ్రీను, నంద, వజ్జా భాస్కర్,చల్లా నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల వద్ద అన్నదానాలు

### ప్రారంభించిన ఎస్సై నవిత



కారేపల్లి, సెప్టెంబర్ 03 (జనంసాక్షి) : కారేపల్లి లో గణేష్ మండ పాల వద్ద అన్నదాన కార్య క్రమాలను బుధవారం నిర్వహించారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో చేగువేరా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని కారేపల్లి ఎస్సై నవిత ప్రారంభించారు. పెద్దమ్మగద్ద గణేష్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మండపం వద్ద ఉత్సవ కమిటీ అన్నదానాన్ని నిర్వహించింది. అన్నదాలకు కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి వీరప్రతాఫ్(టోనీ) ఆర్థిక సాయం చేశారు. ఈసంద ర్భంగా ఎస్సై నవిత మాట్లాడుతూ ఉత్సవాలు ఐక్యత బావాన్ని పెంపొం దిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో చేగువేరా యూత్ అధ్యక్షులు గంగర బోయిన మురళి(సిద్దు) కాంగ్రెస్ నాయకులు అద్దగోడ ఐలయ్య, మేదరి వీరప్రతాఫ్, పోలగాని శ్రీనివాస్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహమ్మద్ మహేమూద్ పదవి విరమణ సన్మాన మహోత్సవము

దేవరకొండ, సెప్టెంబర్ 03(జనం సాక్షి) ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమని,పదవి కాలంలో తాము చేసిన సేవలే గుర్తింపునిస్తాయని దేవరకొండ జిల్లా పరిషత్ బాధితుల ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భేరి రెబక అన్నారు. బుధవారం మొహమ్మద్ మహేమూద్ (ఆఫీస్ సబార్డినేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ) ల పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్బంగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బేరీ రెబక మాట్లాడుతూ గడిచిన 36 సంవత్సరాలుగా విద్య శాఖలో అత్యున్నతమైన సేవలు అందించి,అందరి మన్ననలు పొంది, పాఠశాల సంరక్షణ ధ్యేయంగా మహమ్మద్ పని చేసే వారని, సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్కు లేకుండా వారు ఉత్తమ సేవలు అందించారని కొనియరు. తదనంతరం శాలువలు పూలమాలలు,జ్ఞాపికలు, బహుమతులతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వేడుకోలు పలికారు.పదవి విరమణ అనంతరం భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ఇవ్వాలని, వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు ,ముది గొండ ఇన్చార్జి ప్రిన్సిపల్ తావూరియా నాయక్,సుందరయ్య, కలమ్మ, వలసాని వెంకన్న ఉపాధ్యాయ బృందం , విద్యార్థి విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు సత్కరించిన ఎంజె ఏఫ్ జిల్లా అధ్యక్షులు సుజావుద్దీన్



భువనగిరి, సెప్టెంబర్ 3(జనం సాక్షి) మైనార్టీస్ జర్నలిస్టు ఫ్రంట్ (ఎం.జె.ఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఎండీ సుజావుద్దీన్ అధ్యక్షతన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, భువనగిరి జోన్ డిసిపి ఆకాంక్ష్ యాదవ్,డిపిఆర్వో అరుంధతి ని మర్యాదపూర్వకంగా కలిసి చెట్టుమొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మరియు డీసీపీని మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ నూతన కమిటీని పరిచయం చేసి కమిటీ ఆధ్వర్యంలో చేపట్టబోయే సేవా కార్యక్రమాలు గంజాయి డ్రగ్స్ నివారణ కొరకు అవగాహన సదస్సులు మరియు మెడికల్ హెల్త్ క్యాంప్, సి.పి.ఆర్ పై అవగాహన సదస్సులు మరియు ఇతర సేవా కార్యక్రమాల గురించి వివరంగా తెలియజేయడం జరిగింది, దీనికి కలెక్టర్ మరియు డిసిపి మైనార్టీస్ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏ సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ సలహాదారుడు ఇబ్రహీం బియబాని , గౌరవ అధ్యక్షుడు డాక్టర్ శేక్ హమీద్ పాషా, ఉపాధ్యక్షుడు చిన్నబత్తిని మతీయస్, కోశాధికారి బైరపాక సిరిల్, సహాయ కార్యదర్శి షేక్ రషీద్, కల్బ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి

### గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం

భువనగిరి, సెప్టెంబర్3(జనం సాక్షి) ఈ నెల ఐదు న భువనగిరి పట్టణం లో నవరాత్రులు ముగించుకుని నిమజ్జనానికి తరలి వస్తున్న గణనాథుల కు భువనగిరి చెరువు వద్ద భారీ ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు అన్ని శాఖల అధికారుల సహకారంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు లైటింగ్ క్రేన్లు మంచినీటి సౌకర్యాలు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రత్నాపురం శ్రీ శైలం,ఉత్సవకమిటీ గౌరవ సలహా దారులు సుర్వి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నర్సింహా చారి,కమిటీ సభ్యులు గీస కొండల్, రాజు, నాగరాజు తాడూరు రాజు,కోటి రమేష్, బాలరాజు, కృష్ణ చారి మహంకాళి సురేష్, బెల్లం కొండ చందు, కానుగంటి ప్రేమ్ కుమార్ లతో కలసి చెరువు వద్ద పరిశీలించి తెలిపారు



## అజ్మాపురం పుష్కరఘాట్ ను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 03(జనంసాక్షి) వినాయక చవితి నిమజ్జన వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు నిమజ్జన స్థలాన్ని నిరంతరం పర్యవేక్షించాలని ఆయన సూచించారు.ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే 100 నెంబర్కు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా పి.ఏ.పల్లి మండలం అజ్మాపురం పుష్కర ఘాట్ నందు రెవెన్యూ,పోలీస్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన నిమజ్జన స్థలాన్ని ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.ఆయన వెంట దేవరకొండ ఏఎస్పి మౌనిక,దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి,కొండమల్లేపల్లి సిఐ నవీన్ కుమార్,పి.ఏ.పల్లి తహసిల్దార్ జయశ్రీ,గుడిపల్లి ఎస్సై నరసింహులు గౌడ్,రెవెన్యూ, పోలీస్ శాఖ సిబ్బంది,స్థానికులు ఉన్నారు.



## పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి ఎంపీడీవో సమీక్ష సమావేశం

రామన్నపేట, సెప్టెంబర్ 3 (జనంసాక్షి): రామన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ పథకం సిబ్బంది కి ఎంపీడీవో రాములు సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం లో ఇందిరమ్మ ఇండ్లు, పనుల జాతర, వన మహోత్సవం పనులపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఏఇ పి.ఆర్, ఏఇ హౌజింగ్, ఎంపీవో, ఏపీవో, టెక్నికల్ అసిస్టెంట్స్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.



# దేవరకొండలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఎన్ఎస్‌యుఐ పోస్టల్ కార్డు కార్యక్రమం



**దేవరకొండ, సెప్టెంబర్ 03(జనం సాక్షి )**
ఎన్ఎస్‌యూఐ తలపెట్టిన "వోటు చోరీ హటావో %-% ప్రజాస్వామ్యం బచావో" పోస్టల్ కార్డు ఉద్యమంలో భాగంగా,బుధవారం దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్రపతి కి లేఖ రాసారు. ఈ కార్యక్రమం ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల కమిషన్ సహకారంతో ఓటు చోరీ విధానాలు అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఒకే వ్యక్తికి అనేక చోట్ల ఓట్లు ఉండటం వంటి తీవ్రమైన లోపాలను ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇప్పటికే నిరూపించినప్పటికీ, అధికార యంత్రాంగం దానిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే వ్యక్తికి ఒకే ఓటు అనే రాజ్యాంగ సూత్రాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్‌దేనని, వెంటనే ఈ తప్పిదాలను సరిదిద్దాలని, ఓటు చోరీ విధానాన్ని ఉపసంహరించుకోవాలని రాష్ట్రపతి కి లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్టు తెలిపారు. ప్రజాస్వామ్యం బతికే ఉండాలంటే ఓటు హక్కు సురక్షితంగా ఉండాలని అన్నారు. ఓటు హక్కు ప్రధానమైన హక్కు. ఈ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి బాధ్యత" అని ఎమ్మెల్యే బాలు నాయక్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్ గారు, దేవరకొండ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యూనుస్ , మాజీ దేవరకొండ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు , మాజీ కౌన్సిలర్ పొన్నబోయిన సైదులు, కో ఆప్షన్ సభ్యులు సాదిక్ , యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రాంసింగ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

### యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మించాలని స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన అధ్యక్షులు మచ్చ రాజు

**భువనగిరి, సెప్టెంబర్ 3(జనంసాక్షి)**



రాయగిరి యాదవ సంఘం విన్నపం చేయగా మల్లికార్జున గుడి వద్దకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రావడం జరిగింది. అక్కడ స్వామివారి ఆశీస్సులు తీసుకొని యాదవ సంఘం అధ్యక్షులు మచ్చ రాజు విన్నపం మేరకు 200 కుటుంబాల మేరకు యాదవ కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని విన్నవించారు. దానికి స్పందించి మన ఎమ్మెల్యే వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రాయగిరి యాదవుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో ఖమ్మం భద్రాచలం కోఆర్డినేటర్ %జూ% ప్రమోద్ కుమార్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ పొత్తశెట్టి వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ యాదవ సంఘం ఉపాధ్యక్షులు మేడపైన మల్లేష్ యాదవ్ యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ జిల్లా మాజీ కార్యదర్శి ఎం డి పసిహుద్దీన్ బత్తిని జితేందర్, వెంకటేష్, మల్లేష్, జాంగిర్ మల్ల పోయిన శ్రీశైలం,అందే దశరథ,ముద్ద ఉపేందర్ వల్లాల శేఖర్ శ్రీపతి నరసింహ ఔశెట్టి నవీన్ కొత్త సాయి కొత్త భరత్ కొత్త శ్రీశైలం మెడబోయినయాదగిరి మల్ల పోయిన మల్లయ్య చిన్న మహేష్ మల్లబోయిన లింగస్వామి ఔశెట్టి శ్రీశైలం ఈదులకంటి మల్లేష్ మెడబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతను తక్షణమే పరిష్కరించాలి

## డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ డిమాండ్



**మునగాల, సెప్టెంబర్ 3 (జనంసాక్షి):**
రాష్ట్రంలో నెలకొన్న యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించి రైతాంగానికి న్యాయం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని తాడువాయి వ్యవసాయ సహకార ప్రాథమిక సొసైటీ ముందు యూరియా కోసం లైన్ లో నిలబడి ఉన్న రైతులను కలిసి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కోట రమేష్ మాట్లాడుతూ, యూరియా కోసం రోజుల తరబడి సహకార సొసైటీల ముందు లైన్లో నిలబడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని అన్నారు. యూరియా కోసం రైతులు ఉదయం నుండి రాత్రి వరకు లైన్లో నిలబడుతూ పడిగాపులు కాస్తూ చెప్పులు, సెల్ ఫోన్లు వస్తువులు పెట్టి అక్కడే పడిగాపులు కాస్తున్న వారికి సరిపడా యూరియాను అందించలేక రపోతున్నారని అన్నారు. తాడువాయి సొసైటీ పరిధిలో 13 గ్రామాల రైతులు యూరియా కోసం ఎదురు చూస్తుంటే రోజుకు రెండు వందల బస్తాల యూరియా వస్తే అందరికీ ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. వ్యవసాయ అధికారులు ముందస్తు అంచనాలు వేసి సొసైటీలకు యూరియాను పంపిణీ చేయడంలో పూర్తి నిర్లక్ష్యం ఉందని ఆయన అన్నారు. వ్యవసాయ సీజన్లో సకాలంలో యూరియా అందకపోవడం వలన పంటలకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. వరి, పత్తి వేపుగా పెరగాలంటే యూరియా తప్పనిసరి పరిస్థితుల్లో అవసరం ఉంటే సకాలంలో అందించకపోవడం వల్ల పంటలు దెబ్బ తినే ప్రమాదం ఉందని అన్నారు. గత అనేక రోజులుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యూరియా సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలని, రాష్ట్రానికి రావలసిన తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల యూరియా తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సకాలంలో యూరియాని అందించి రైతులకు న్యాయం చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కేంద్ర మంత్రులు బాధ్యతారహితంగా వ్యవహరించకుండా రైతుల పక్షాననిలబడాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలకు రైతాంగం సమస్యలు పట్టకుండా రాజకీయాలకు పరిమితమైతున్నారని అన్నారు. కేంద్ర మంత్రులు యూరియాను రాష్ట్రానికి తెప్పించాల్సింది పోయి రాష్ట్ర ప్రభుత్వం మీద విమర్శ చేయడం తగదని అన్నారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతను నివారించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు షేక్ సైదా, రైతులు మాతంగి పుల్లయ్య, పాపారావు, శివరామకృష్ణ, వెంకన్న, బాలకృష్ణ, సైదులుతో పాటు సొసైటీ పరిధిలోని 13 గ్రామాల రైతులు పాల్గొన్నారు.

### ఘనంగా స్కూల్ గేమ్స్ పెడరేషన్ క్రీడలు

**మర్రిగూడ, సెప్టెంబర్ 3( జనం సాక్షి )**
స్కూల్ గేమ్స్ పెడరేషన్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మండల స్థాయి క్రీడలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ నల్గొండ జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల శరీర దారుఢ్యత పెరుగుతున్నదని,మంచి క్రమశిక్షణ వస్తుందని ఆరోగ్యం మెరుగుడుపడుతుందని మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. గెలువాలనే పట్టుదల పెరుగుతుందని విద్య తో పాటు క్రీడాలలోను రానించాలని అన్నారు. మండల ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం కోసం నా పూర్తి సహకారం ఉంటుందని పాశం సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో మండలంలో ఉన్న ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు రెండు ప్రాథమికొన్నత పాఠశాల ల విద్యార్థులు ఆటల పోటీలలో పాల్గొన్నారు. క్రీడలలో రాణించిన విద్యార్థులకు మాజీ జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి సొంత ఖర్చులతో బహుమతులను అంద జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపుసింగ్, పిజికల్ డైరెక్టర్ వేదావతి, విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు,ఉపాధ్యాయులు మాస బాలరాజు, జంగయ్య, హనుమంత్, కృష్ణారెడ్డి, వాసుదేవరావు,పందుల పాండు గౌడ్, మాజీ మోడల్ స్కూల్ ఛైర్మెన్ కృష్ణ, జావెద్, మాదగోని లింగయ్య, పాఠశాల ల పి,డి లు , సురేందర్ రెడ్డి అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు వడ్డీచెల్లించి వ్యవసాయ రుణాలను రెన్యువలు చేసుకోవాలి

## పిఎసిఎస్ సల్కునూరు కార్యదర్శి అకిటి నరేష్

**వేములపల్లి సెప్టెంబర్ 3( జనంసాక్షి):**
ప్రాథమికవ్యవసాయసహకారసంఘంసల్కునూరు లో వ్యవ సాయ రుణాలు పొందిన రైతులు 2025 ఆగస్టు వరకు గడువు ముగిసిన బకాయిలకు వడ్డి చెల్లించి రెన్యువలు చేసుకోవాలని పిఎసిఎస్ సల్కునూరు కార్యదర్శి అకిటి నరేష్ కోరారు. బుధవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సల్కునూరు లో వ్యవసాయన రుణాలు పొందిన రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకున్నట్లు యితే కేంద్ర ప్రభుత్వం మూడు శాతం వడ్డీ రాయితీ ఇస్తుందన్నారు. సకాలంలో వ్యవసాయ రుణాలకు వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకొని రైతులకు కేంద్ర ప్రభుత్వం అందించే వడ్డీ రాయితీ అందకపోవడమే కాకుండా ఏడు శాతానికి బదులు 13వ శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తుందన్నారు. అంతే కాకుండా వ్యవసాయ రుణాలు పొందిన రైతుల పేర్లు డిఫాల్డర్ జాబితాలో నమోదు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రుణాలు సకాలంలో చెల్లించని రైతులు భవిష్యత్తులో ఎలాంటి రుణాలు పొందేందుకు అర్హత ఉండదని ప్రభుత్వ పథకాలను పొందలేరని ఆయన తెలిపారు. రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను సకాలంలో చెల్లించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సల్కునూరు బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు.



### రైతులకు సరిపడా యూరియాను అందించాలి

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
జిల్లా కేంద్రంలోని సీతారాంపురం పీఏసీఎస్ కు వారం రోజులుగా యూరియా కోసం తిరుగుతున్న యూరియా లభించడం లేదంటూ బుధవారం రైతులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా కోసం వస్తే స్టాక్ లేదంటూ తిప్పి పంపిస్తున్నారని తెలిపారు. రైతులకు అవసరమైన యూరియా బస్తాలను అందించాలని డిమాండ్ చేశారు. యూరియాను కొనడానికి వచ్చిన మహిళా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు తగినన్ని యూరియా బస్తాలు అందించి ఆదుకోవాలన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**దేవరకొండ,సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
దేవరకొండ పట్టణంలోని శివాజీ నగర్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మొహమ్మద్ సాజీద్ హుస్సేన్-ఉమ్రాతబస్సుమ్,మొహమ్మద్ వాజీద్ హుస్సేన్- హస్నా అంజూమ్ నూతన వధూవరులను బుధవారం వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఇద్దరు అన్నదమ్ములు నూతన దాంపత్య జీవితానికి శ్రీకారం చూడుతున్న తరుణంలో వారికీ శుభాకాంక్షలు తెలిపారు. వీరి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖమయం కావాలని, పిల్లాపాపలతో అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని కోరారు..వారితో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యునూస్,నాయకులు నారాయణ నాయక్,వై ఎస్ కరుణాకర్,ఇందిరా ఫెలోషిప్ నియోజకవర్గ ఇన్చార్జి ఎస్ కే నజ్మా బేగం,ఇలియాస్, ఖాదర్ పాషా, సలీం, అప్పు తదితరులు పాల్గొన్నారు

